E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 169 (కాంప్లిమెంటరీ కాపీ) 12-4 - 2024 పేజీలు : 14

Digital Edition



# గెలుపు బాధ్యత వారిదే

- సీఎం స్కెచ్:మంత్రుల మంత్రాంగం
- కమలం, కారుకు చుక్కలే..!
- ప్రచార రంగంలోకి కాంగ్రెస్ ఇన్‌చార్జీలు
- ఇప్పటికే సభలు, సమావేశాలకు ప్లాన్ త్వరలోనే అమల్లోకి

-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల రణరంగానికి కాంగ్రెస్ సిద్ధమవుతున్నది. కమలం, కారును ఏకకాలంలో ఢ కొట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆ రెండు పార్టీలకు ఎన్నికల్లో చుక్కలు చూపించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భారీ స్కెచ్‌నే వేశారు. బీఆర్ఎస్, బీజేపీల్లోని బలహీనతలను ఆసరా చేసుకుని కాంగ్రెస్ విజయానికి బాటలు వేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే అధికార పార్టీ చేరికలకు గేట్లెత్తేసింది. దీంతో బీఆర్ఎస్, బీజేపీల నుంచి చాలా మంది నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేయాలనే సంకల్పంతో ముందుకు పోవాలంటూ సీఎం దిశానిర్దేశం చేస్తున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి. వివరాలు 2లో



## కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శిపై వేటు

- విజిలెన్స్ డైరెక్టరేట్ ఉత్తర్వులు
- ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తోన్న బీజేపీ : ఆప్

వివరాలు 2లో

న్యూఢిల్లీ : ఢిలీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్‌ను విజిలెన్స్ డైరెక్టరేట్ విధుల నుంచి తొలగించింది. తాత్కాలిక నియామకాలకు సంబంధించి కేంద్ర సివిల్ సర్వీస్ నిబంధనల ను ఉల్లంఘించి వైభవ్ కుమార్‌ను నియమించారని విజిలెన్స్ డైరెక్టరేట్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని వైభవ్ కుమార్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేశారు. కేజ్రీవాల్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా నియమించే సమయంలో ఆయన ఈ కేసు వివరాలు వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం పేర్కొంది. లిక్కర్ స్కాంకు సంబంధించి ఈ నెల 8న వైభవ్ కుమార్‌ను ఈడీ విచారించిన సంగతి తెలిసిందే.



## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

అంబర్‌పేట్:మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబర్‌పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతారావు, మాజీ మంత్రి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వివరాలు 2లో

## వైఫల్యాలే అస్త్రాలు! ప్రచారానికి గులాబీ దళపతి రెడీ





### గెలిపించండి: అన్ని విధాలుగా

## అభివృద్ధి చేస్తా: ఈటెల రాజేందర్

కర్మన్ ఘాట్, ఏప్రిల్ 11 : ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని 10సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేశారని మల్కాజ్గిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హస్తినాపురం డివిజన్ టీఎన్ఆర్ సులక్షణ గేటెడ్ కమ్యూనిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామరంగారెడ్డి పాల్గొన్నారు. వివరాలు 2లో



# పూలే ఆశయాలే కేసీఆర్ ఆచరణ

- బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి విశేషకృషి
- అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక టికెట్లు
- బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ అమలుచేయాలి
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీసీ సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలి
- జ్యోతిరావు పూలే జయంతిలో కేటీఆర్
- పూలే ఆశయాలు కేసీఆర్ నెరవేర్చారు : పొన్నాల లక్ష్మయ్య
- కాంగ్రెస్ బీసీలకు చేస్తున్నదేమీ లేదు : మధుసూదనాచారి

హైదరాబాద్, ఏప్రిల్ 11:

మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను పదేండ్ల పాలనలో కేసీఆర్ ఆచరణలో పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషిచేయడంతోపాటు అన్నివర్గాల విద్యార్థులకు సమున్నతమైన విద్యావకాశాలు కల్పించి ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దారని వివరించారు. వివరాలు 2లో

# గెలుపు బాధ్యత వారిదే

- సీఎం స్కెచ్%ా%మంత్రుల మంత్రాంగం
- కమలం, కారుకు చుక్కలే..!
- ప్రచార రంగంలోకి కాంగ్రెస్ ఇన్‌చార్జీలు
- ఇప్పటికే సభలు, సమావేశాలకు ప్లాన్ త్వరలోనే అమల్లోకి%ా

–హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల రణరంగానికి కాంగ్రెస్ సిద్ధమవుతున్నది. కమలం, కారును ఏకకాలంలో ఢ కొట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆ రెండు పార్టీలకు ఎన్నికల్లో చుక్కలు చూపించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భారీ స్కెచ్‌నే వేశారు. బీఆర్ఎస్, బీజేపీల్లోని బలహీనతలను ఆసరా చేసుకుని కాంగ్రెస్ విజయానికి బాటలు వేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే అధికార పార్టీ చేరికలకు గేట్లెత్తేసింది. దీంతో బీఆర్ఎస్, బీజేపీల నుంచి చాలా మంది నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేయాలనే సంకల్పంతో ముందుకు పోవాలంటూ సీఎం దిశానిర్దేశం చేస్తున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు అందివచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని ఆయన వదులుకోవడం లేదు. రాష్ట్రంలో 14 లేదా 15 సీట్ల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు. అందుకనుగుణంగా కాంగ్రెస్ సీఎం నేతృత్వంలో%ా%బీజేపీ, బీఆర్ఎస్ ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నది. పార్లమెంటు ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి అప్పగించింది. తొమ్మిది నియోజకవర్గాలను ఏఐసీసీ ఇన్‌చార్జి రోహిత్ చౌదరికి, ఎనిమిది నియోజకవర్గాలను మరో ఏఐసీసీ ఇన్‌చార్జి పీసీ విష్ణునాథ్‌కు అప్పగించింది. అంతేకాకుండా ఒక్కొక్క పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్కొక్క ఇన్‌చార్జీని నియమించింది. బూత్‌స్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పార్టీ నాయకులకు స్పష్టమైన బాధ్యతలు అప్పజెప్పింది. ఎన్నికల్లో ఇన్‌చార్జీలే కీలకం కానున్నారు. గెలుపు బాధ్యతలు కూడా వారి భుజస్కందాలపైన్నే పెట్టింది. ఆ మేరకు ఇన్‌చార్జీలు ఎన్నికల రంగంలోకి దిగారు. కొంత మంది ఇన్‌చార్జీలు ఇంకా కదలని పరిస్థితులున్నాయి. అయితే ఎక్కువ మంది మంత్రులు తాము బాధ్యులుగా ఉన్న పార్లమెంటరీ నియోజకవర్గాల్లో అంతర్గత సమావేశాలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో సీఎం కూడా పాల్గొని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల సందర్భంగా పండుగలు, శుభకార్యాలకు తప్పకుండా హాజరు కావాలి, ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవడంతోపాటు కష్టాల్లో ఉన్నవారికి భరోసా కల్పించాలని, ప్రతి గడపను తట్టాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. పార్టీ ఓడినా, గెలిచినా ఆ బాధ్యత ఇన్‌చార్జీలదేనన్న సంకేతాలిచ్చారు. ముఖ్యంగా పార్టీలో నెలకొన్న అంతర్గత కమ్ములాటలు, గ్రూపులను సమన్వయం చేయడం ద్వారా నాయకులను ఏకతాటిపై నడిపించాలనే అంశాన్ని ఆయన సూచించారు. దాన్ని ఎవరూ అతిక్రమించినా వారి పట్ల పార్టీ సీరియస్‌గా ఉంటుందనే సంకేతాలిచ్చారు. ప్రతి ఒక్కర్ని సమన్వయం చేసుకుంటూ%ా% ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఓటర్ వద్దకు తీసుకెళ్లేలా ప్లాన్ చేశారు. ఆయా గ్రామాల్లో సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించడంతోపాటు ప్రజల్లో భరోసా కల్పించేలా మంత్రులు తమ హోదాను ఉపయోగించుకోవాలంటూ ఆదేశించారు. నల్లగొండ, పెద్దపల్లి, సికింద్రాబాద్, భువనగిరి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, చెవేళ్ల, మల్కాజిగిరి, మెదక్, జహీరాబాద్ నియోజకవర్గాల సమీక్ష సమావేశాలు ఇప్పటికే పూర్తయ్యాయి. వరంగల్, మహబూబాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు రంగంలోకి దిగాల్సి ఉంది. వీటిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ఫోకస్ పెట్టినట్టు తెలిసింది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ అభ్యర్థులను ప్రకటించడ కపోవడంతో ఇంకా సమావేశాలు జరగలేదు. 17 నియోజకవర్గాల్లో పదింటిని మంత్రులకు అప్పగించగా, మిగిలిన ఏడు నియోజకవర్గాలను సీనియర్ నేతలకు అప్పగించారు. ఇన్‌ఛార్జీలంతా నామినేషన్ పర్వం మొదలుకుని ఓటింగ్ ప్రక్రియ ముగిసే వరకు దగ్గరుండి అన్ని పనులను చూసుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన రోజే బహిరంగ సభను నిర్వహించడంతోపాటు జాతీయ నాయకులను సమన్వయం చేసుకోవాలి. నామినేషన్ కార్యక్రమలన్నిటిలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనేలా టీపీసీసీ షెడ్యూల్ సిద్ధం చేసింది. అంతేకాకుండా ఏఐసీసీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీతోపాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ప్రచార సభలకు రానున్నారు. తద్వారా కాంగ్రెస్ గెలుస్తుందన్న వాతావరణం తీసుకొచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేయాలని ఇన్‌చార్జీలను పార్టీ ఆదేశించింది.

# పూలే ఆశయాలే కేసీఆర్ ఆచరణ

బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి విశేషకృషి
అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక టికెట్లు
బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ అమలుచేయాలి
వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీసీ సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలి
జ్యోతిరావు పూలే జయంతిలో కేటీఆర్
పూలే ఆశయాలు కేసీఆర్ నెరవేర్చారు : పొన్నాల లక్ష్మయ్య
కాంగ్రెస్ బీసీలకు చేస్తున్నదేమీ లేదు : మధుసూదనాచారి

హైదరాబాద్, ఏప్రిల్ 11:

మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను పదేండ్ల పాలనలో కేసీఆర్ ఆచరణలో పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషిచేయడంతోపాటు అన్నివర్గాల విద్యార్థులకు సమున్నతమైన విద్యావకాశాలు కల్పించి ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దారని వివరించారు. తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కేటీఆర్‌తోపాటు పలువురు సీనియర్ నేతలు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాలం, సమయంతో పనిలేకుండా నిరంతరం ప్రజాసేవలోనే గడిపిన సంఘసంస్కర్తల్లో పూలే మొదటివరసలో ఉంటారని కొనియాడారు.

కుల వివక్షను, ఇతర అసమాతనలను పారదోలేందుకు చదువొక్కటే మార్గమని నమ్మి, ఆ దిశగా సమాజాన్ని చైతన్యం చేశారని వివరించారు. పూలే ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ చదువుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. వెయ్యికిపైగా గురుకులాలను ఏర్పాటుచేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజన, వసతి ఏర్పాట్లు చేయించారని, ఒక్కొక్క విద్యార్థిపై ఏడాదికి రూ. 1.20 లక్షలు ఖర్చు చేశారని వివరించారు. ఉన్నత విద్య కోసం డిగ్రీ కళాశాలలు స్థాపించారని, విదేశీ విద్య కోసం వెళ్లేవారికి రూ. 20 లక్షల చొప్పున సుమారు పదివేల మందికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల పేరిట ఆర్థికసాయం చేశారని గుర్తుచేశారు. విద్య ద్వారా వచ్చే ప్రయోజనాలను సమాజంలోని అన్ని వర్గాలకు అందించారని పేర్కొన్నారు.

పదేండ్లలో బడుగు, బలహీనుల్లో వికాసం

జ్యోతిబాపూలే చూపిన బాటలో విద్య, ఉపాధి అవకాలు కల్పించడమే కాకుండా పదేండ్ల పాలనలో బడుగు, బలహీనవర్గాల కోసం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని కేటీఆర్ తెలిపారు. అన్ని కులాల వృత్తులను ప్రోత్సహించి పల్లెసీమలకు ప్రాణం పోశారని చెప్పారు. దేశంలో ఎక్కడాలేనంతగా తెలంగాణలో జీవాల సంపద పెరడగానికి కేసీఆర్ కారణమని, రూ. 11వేల కోట్లతో గొర్రెల పంపిణీ చేపట్టారని వివరించారు. నేతన్నలను చేనేతమిత్ర, నేతన్నకు చేయూత వంటి పథకాల ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకున్నదని పేర్కొన్నారు. గౌడన్నలకు చెట్ల పన్నులు మాఫీ, నీరాపాలసీ, ప్రమాదబీమా వంటివి కేసీఆర్ అమలుచేశారని గుర్తుచేశారు.

ఎంబీసీలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేశారని అన్నారు. 'అధికారంలో ఉన్నప్పుడు అన్నార్థులను ఆదుకోవాలి' అనే దృఢ సంకల్పంతో ఇతర బలహీనవర్గాలకు బీసీబంధు, మైనార్టీబంధు, దళితబంధు వంటివి తీసుకొచ్చి.. వారి అభ్యున్నతికి విశేష కృషిచేశారని కొనియాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి అత్యధికంగా బీసీలకు సీట్లు ఇచ్చామని, ఎంపీ ఎన్నికల్లో కూడా బీసీలకు 50% సీట్లు కేటాయించామని తెలిపారు. ఇలా ఎన్నో చర్యలు, పథకాల ద్వారా పూలే ఆశయాలకు కేసీఆర్ తన ఆచరణ ద్వారా ఘన నివాళి అర్పించారని తెలిపారు.

## కాంగ్రెస్ బీసీలకు చేస్తున్నదేమీ లేదు

బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సంఘ సంసర్త, మానవతవాది జ్యోతిబాపూలే అని మాజీ స్పీకర్ మధుసూదనాచారి కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చినా బీసీలకు చేస్తున్నది ఏమీ లేదని విమర్శించారు. బీసీలను రాజకీయాల కోసమే వాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీపై బడుగు, బలహీన వర్గాలు కన్నెర్ర చేయడం ఖాయమని హెచ్చరించారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.. పదేండ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని చెప్పారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు పూలే స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్సీలు శ్రీనివాస్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పటోళ్ల శశిధర్‌రెడ్డి, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, దూదిమెట్ల బాలరాజు, కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, మన్నే గోవర్ధన్, విప్లవ్‌కుమార్, నియాజ్ పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన నేత కొప్పుల: కేటీఆర్

అపారమైన అనుభవం, నిబద్ధత కలిగిన నేత కొప్పుల ఈశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. విజయవంతమైన నాయకులుగా ఎదగాలని కాంక్షించే యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. '80వ దశకం చివర్లో సాధారణ సింగరేణి కార్మికుడిగా తన వృత్తిని ప్రారంభించిన ఈశ్వర్.. కార్మికుల హక్కుల కోసం పోరాడారు. 90వ దశకం చివర్లో 2001లో టీఆర్ఎస్‌లో చేరారు. 2004 లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై, 20 ఏండ్ల లో కేసీఆర్ ప్రభుత్వంలో చీఫ్‌విప్‌గా, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. కొప్పుల ఈశ్వర్ బీఆర్ఎస్ తరఫున పెద్దపల్లి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. పెద్దపల్లి ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అవకాశం ఆయనకు కల్పిస్తారని ఆశిస్తున్నాను' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'బీసీ డిక్లరేషన్'ను సాధ్యమైనంత త్వరగా అమలుచేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌లలో ఒక్కటి కూడా అమలు కాలేదని విమర్శించారు. జ్యోతిబాపూలే పేరిట బీసీ సబ్‌ప్లాన్ తీసుకొస్తామని, బడ్జెట్‌లో ఏటా రూ. 20 వేల కోట్లు, ఐదేండ్లలో రూ. లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారని, కానీ, ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో వాటి ప్రస్తావనే రాలేదని దుయ్యబట్టారు. వచ్చే శాసనసభా సమావేశాల్లో బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీ మేరకు ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుచేయాలని, ప్రతి మండల కేంద్రంలో ఆధునిక గురుకులాలు ఏర్పాటు చేస్తామన్న మాటను నిలుపుకోవాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం మాదిరిగానే జ్యోతిబా పూలే 200వ జయంతి నాటికి ఆయనకు సమున్నత విగ్రహం భారీస్థాయిలో ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.

# వైఫల్యాలే అస్త్రాలు! ప్రచారానికి గులాబీ దళపతి రెడీ

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా గులాబీ దళపతి, ఉద్యమ నేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఎల్లుండి నుంచి జరగనున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి అంతా సిద్ధం చేసుకున్నారు. తొలుత చేవెళ్ల లోక్‌సభ నుంచి ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, ఇక వరుస సభలు, బస్సు యాత్రలు, రోడ్‌షోలతో కేసీఆర్ ప్రచారంలో దూసుకుపోనున్నట్టు తెలుస్తోంది. ఇక.. ఇప్పటికే లోక్‌సభ నియోజకవర్గాల వారీగా పార్టీ వర్కింగ్ ప్రెసిడింట్ కేటీఆర్, ముఖ్య నేత హరీశ్ భేటీ నిర్వహిస్తున్నారు. అభ్యర్థులను, కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేశారు. పార్టీ కేడర్‌ని అసెంబ్లీ ఓటమి నుంచి బయటపడేసి, మళ్లీ పునరుత్తేజం కల్పించేలా పర్యటనలు సాగుతున్నాయి.**

**ఎల్లుండి నుంచి జనంలోకి ఉద్యమ నేత**
**కేసీఆర్ వరుస బహిరంగ సభలకు ప్లాన్**
**ఇక హెరెత్తనున్న బీఆర్ఎస్ ప్రచారం**
**వ్యూహం సిద్దం చేసుకున్న అభ్యర్థులు**
**ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను ఎండగట్టడమే లక్ష్యం**
**లోక్‌సభ నియోజకవర్గాల వారీగా కేటీఆర్, హరీశ్ భేటీ**
**కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేసిన నేతలు**

హైదరాబాద్,: భారత రాష్ట్ర సమితి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యింది. అధినేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఇప్పటికే లోక్ సభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు జరుగుతున్నాయి. ఇక.. 13వ తేదీన చేవెళ్ల బహిరంగసభ నుంచి కేసీఆర్ తన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు పదేళ్ల తమ హయాంలో చేసిన పనులను వివరిస్తూ గులాబీ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లనుంది.

లోక్ సభ ఎన్నికల వాతావరణం తెలంగాణలో రోజురోజుకూ వేడెక్కుతోంది. ఇప్పటికే పార్టీలు సమావేశాల రూపంలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నాయి. శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలై రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి లోక్‌సభ ఎన్నికలు అత్యంత సవాల్‌గా మారాయి. అసెంబ్లీ ఓటమి నుంచి తేరుకోకముందే సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతల వలసలు ఇక్కట్లను తెచ్చిపెట్టాయి. 16 స్థానాలకు అభ్యర్థులు ఖరారు కాగా, వరంగల్ అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉంది. కడియం కావ్య అనుభవం నేపథ్యంలో అభ్యర్థి ఎంపిక విషయంలో బీఆర్ఎస్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అభ్యర్థిని ప్రకటించేందుకు మరికొంత సమయం తీసుకోవచ్చుని అంటున్నారు.

## నియోజకవర్గాల వారీగా కేటీఆర్, హరీశ్ భేటీ

ఇప్పటికే అభ్యర్థిత్వాలు ఖరారైన నేతలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. మొదట లోక్ సభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు పూర్తి చేసి ఆ తదుపరి శాసనసభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు మెజార్టీ నియోజకవర్గాల్లో సమావేశాలు




జరిగాయి. ఆ తర్వాత మండల స్థాయిలోనూ సమావేశాలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు నియోజకవర్గాల వారీ సమావేశాలకు హాజరవుతున్నారు. నేతలు, శ్రేణులకు లోక్ సభ ఎన్నికలపై దిశానిర్ధేశం చేస్తున్నారు.

## కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలే ప్రధాన అస్త్రం

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బీఆర్ఎస్ లోక్ సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్ధిని వివరించేందుకు సిద్ధమైంది. ఎండిన పంటల పరిశీలన సందర్భంగా సూర్యాపేట, సిరిసిల్లలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసిన కేసీఆర్ లోక్ సభ ఎన్నికల్లో తగిన తీర్పు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దానికి కొనసాగింపుగా రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బీఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

## ఎల్లుండే చేవెళ్ల సభ

13వ తేదీన చేవెళ్ల వేదికగా జరగనున్న బహిరంగసభలో కేసీఆర్ పాల్గొంటారు. 15వ తేదీన మెదక్‌లోనూ కేసీఆర్ సభ జరగనుంది. ఆ తర్వాత మిగతా నియోజకవర్గాల్లో గులాబీ దళపతి లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ దఫా ఎక్కువగా బస్సుయాత్రలు, రోడ్ షోల ద్వారా ప్రచారం నిర్వహించేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారు. అన్ని నియోజకవర్గాలను చుట్టి వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్ రావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

# కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శిపై వేటు

- విజిలెన్స్ డైరెక్టరేట్ ఉత్తర్వులు
- ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తోన్న బీజేపీ : ఆప్

న్యూఢిల్లీ : ఢిలీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్‌ను విజిలెన్స్ డైరెక్టరేట్ విధుల నుంచి తొలగించింది. తాత్కాలిక నియామకాలకు సంబంధించి కేంద్ర సివిల్ సర్వీస్ నిబంధనల ను ఉల్లంఘించి వైభవ్ కుమార్‌ను నియమించారని విజిలెన్స్ డైరెక్టరేట్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని వైభవ్ కుమార్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేశారు. కేజ్రీవాల్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా నియమించే సమయంలో ఆయన ఈ కేసు వివరాలు వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం పేర్కొంది. లిక్కర్ స్కాంకు సంబంధించి ఈ నెల 8న వైభవ్ కుమార్‌ను ఈడీ విచారించిన సంగతి తెలిసిందే.

ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తోన్న బీజేపీ: ఆప్

ఈ చర్యపై ఆప్ నేత జాస్మిన్ షా తీవ్రంగా మండిపడ్డారు. తప్పుడు కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని, ఇప్పుడు ఆయన వ్యక్తిగత కార్యదర్శి సహా కేజ్రీవాల్ సిబ్బంది మొత్తాన్ని తొలగించే పని మొదలు పెట్టారని విమర్శించారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

మరో ఆప్ ఎమ్మెల్యేపై ఈడీ దృష్టి

మరో ఆప్ నేతపై వేటు వేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సిద్ధమైంది. ఓఖ్లా ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్‌పై అరెస్ట్ వారెంట్ కోరుతూ ఈడీ బుధవారం ఢిల్లీ కోర్టుకు వెళ్లింది. ఢిల్లీ వక్ఫ్ బోర్డ్ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయనను విచారణ చేయాలని కోరింది. దరఖాస్తుకు మద్దతుగా కొన్ని పత్రాలు దాఖలు చేయడానికి ఈడీ సమయం కోరడంతో సీబీఐ, ఈడీ ప్రత్యేక న్యాయమూర్తి రాకేష్ సియాల్ విచారణను ఏప్రిల్ 18కి వాయిదా వేశారు

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



అంబర్‌పేట్

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబర్‌పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతారావు, మాజీ మంత్రి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేశారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలేకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గరిగంటి రమేష్, పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, నారాయణస్వామి, పులి జగన్, దిడ్డి రాంబాబు, పీసీసీ ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మణ్ యాదవ్, పీసీసీ జనరల్ సెక్రెటరీ లకుపతి యాదగిరి గౌడ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, మోత రోహిత్, సీనియర్ నాయకులు తోలుపునూరి కష్ణ గౌడ్, ప్రభాకర్, గడ్డం శ్రీధర్ గౌడ్, రాజేశ్వర్ రావు, హరి తిలక్, రవికుమార్, పోలినేని రామ్మోహన్ రావు, చెంగలి సుధాకర్, రావుల సుధాకర్, కోటం అనిల్ కుమార్, రవి, భగవాన్, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గెలిపించండి: అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా: ఈటెల రాజేందర్



కర్మన్ ఘాట్, ఏప్రిల్ 11 : ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని 10సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేశారని మల్కాజ్గిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హస్తినాపురం డివిజన్ టీఎన్ఆర్ సులక్షణ గేటెడ్ కమ్యూనిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామరంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

కంప్యూటర్ యుగంలో ఐదు దశాబ్దాలుగా పాలించిన ఎంతో మంది ప్రధానులు చేయలేని అభివృద్ధి దశాబ్ద కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ చేసి చూపించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో చేసిన దొంగ వాగ్దానాలు ఏవైతే ఉన్నాయో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పునరావృతం అవుతున్నాయని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. అన్ని రకాల విషయ పరిజ్ఞానంలో మేధా సంపత్తులు మల్కాజ్గిరి ప్రజలే ముందున్నారని ఆయన అన్నారు. మినీ ఇండియా అని పిలుచుకునే మల్కాజ్గిరి పార్లమెంటు ప్రజలు విజ్ఞులని ఆలోచించి తమ ఓటు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ అధ్యక్షులు నరేష్ యాదవ్, అమరేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రాజేందర్ ప్రసాద్, మాధవరెడ్డి, రాజేందర్, మహేందర్ రెడ్డి, రాజ వర్ధన్, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే శ్రీశ్రీశ్రీ రాజు జాతరను జయప్రదం చేయండి,



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని కొయ్యూరు గ్రామం లో దేవరభాల ఇర్ప. బాలరాజు ఇంటి ఆవరణలో గల శ్రీ శ్రీ శ్రీ రాజు గద్దెల వద్ద గత ముప్పై ఐదు సంవత్సరాలనుండి, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జాతర మహోత్సవములు జరుపబడుచున్నారు.ఈ జాతర 17/4/2024బుధవారం ఉదయం 9:10నిముషాలు నుండి ప్రారంభం అవుతుంది, మధ్యాహ్నం రెండు గంటలకు గంగ స్నానానికి వెళుట,18/4/24గురువారం మధ్యాహ్నం 3:35కి గుట్ట దేవర తెచ్చుట, రాత్రి 9గంటలకు పాలేరు కుండలు తీసుకొచ్చుట, రాత్రి మండమేలుట,19/4/24శుక్రవారం శ్రీ శ్రీ శ్రీ రాజు కళ్యాణం జరుపబడును అనంతరం భక్తులు మొక్కుబడులు చెల్లించు కార్యక్రమం తో జాతర ముగుస్తుంది. ఈ జాతరలో శివశక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు కావున భక్తులు వేలాది గా తరలి వచ్చి శ్రీ శ్రీ శ్రీ రాజు కృపకు పాత్రులు కావాల్సిందిగా దేవరబాల ఇర్ప. బాలరాజు, ఆలయ పూజారి ఇర్ప. లక్ష్మి, కొయ్యూరు గ్రామ ప్రజలు మరియు యూత్ కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు.

## ముస్లిం సోదరులకు అతి పెద్ద పండుగ రంజాన్.




ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ముస్లిం సోదరులకు అతి పెద్ద పండుగ రంజాన్. దీన్ని ఈద్, ఈద్-ఉల్-ఫితర్ అని కూడా అంటారు.ముస్లిం సోదరులకు పవిత్ర మాసం రంజాన్. రంజాన్ మాసం ముగింపు దశకు వచ్చేసింది. చివరి రోజున ఈద్-ఉల్-ఫితర్ పండుగను నిర్వహించుకుంటారు. దీన్ని ఈద్ అని కూడా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు ఈ పవిత్ర పండుగను నిర్వహించుకుంటారు. ఆరోజు పవిత్ర ఖురాన్ ను చదువుతూ, ప్రార్థనలు చేస్తారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగ పవిత్ర రంజాన్ మాసం ముగింపు దశకు వచ్చిందని సూచిస్తుంది. రంజాన్ మాసంలో చేసిన కఠిన ఉపవాస దీక్షలకు ఈద్-ఉల్-ఫితర్ పండుగతో ముగింపు వచ్చేస్తుంది.ఈద్-ఉల్-ఫితర్ పండుగను ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం సౌదీ అరేబియా, కువైట్, ఖతర్, ఒమన్, టర్కీ, ఈజిప్ట్, బహ్రెయిన్ వంటి దేశాల్లో ఏప్రిల్ 10నే నిర్వహించుకుంటారు. మనదేశంలో మాత్రం ఏప్రిల్ 11 ఈద్-ఉల్-ఫితర్ పండుగ చేసుకుంటున్నారు. ఈద్ చంద్రుడు కనిపిస్తేనే ఈ పండుగను నిర్వహించుకుంటారు.ఈ సంతోషకరమైన పండుగలుమనమంతా ఒకచోట చేరుదాం. ప్రార్థిద్దాం. పేదలకు సహాయం చేద్దాం. మన జీవితాల్లో అల్లా చెప్పిన బోధనలను పాటిద్దాం.ఈద్ ముబారక్

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతి రావు పూలె జయంతి

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి పూలే అందించిన సేవలను ఈ సందర్భంగా బీజేపీ నాయకులు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బిట్రగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ

కుల వృత్తులకు సామాజిక గౌరవం ఆర్థిక గౌరవాన్ని పెంపొందించేందుకు పూలె స్ఫూర్తి తో ప్రధాని నరేంద్ర మోదీ విశ్వ కర్మ యోజన ప్రారంభించారని. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు వెనకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళా వర్గాల అభివృద్ధి కోసం ఉపయోగ పడుతున్నాయని అన్నారు. బాల్య వివాహాలను కట్టడి చేసేందుకు బాలికల వివాహ వయసు ను కేంద్ర ప్రభుత్వం పెంచిన విషయాలను ఈ సందర్భంగా తెలియజేసారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో

బీసీల రిజర్వేషన్లు పెంచడం, చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్లు, మైనారిటీ ముస్లీమ్ మహిళలకు త్రిబుల్ తలాక్ వంటి చారిత్రాత్మక చట్టాలు మహాత్మా జ్యోతి రావు పూలె ని స్ఫూర్తిగా తీసుకుని నరేంద్ర మోదీ తీసుకొచ్చారని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు పుగాకు పూర్ణ చందు, ఆలెం సమ్మయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు కొండేటి చంద్ర శేఖర్,మండల కార్యదర్శి చిడెం లీల మోహన్ రావు, ఎడవల్లి శేషగిరి రావు,బందా మధు, చింతూరి విశ్వనాథం, కుప్ప మాధవరావు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పగడాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో గురువారం రంజాన్ పర్వదినం పురస్కరించుకొని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ముస్లిం సోదరులకు పలు మసీదుల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు వారి వెంట పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పాల్గొని ప్రార్థనలు నిర్వహించినారు అనంతరం మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో కుల మతాలకతీతంగా పట్టణ ప్రజలు ఎంతో అన్యోన్యంగా పండగలు జరుపుకోవడం 41 రోజు ఉపవాసాలు ఉండి ఎంతో పవిత్రంగా భావించే ఈ రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు ప్రత్యేకమైన పండుగగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# ఆధునిక వైతాళికులు-మహాత్మ జ్యోతిరావు ఫులే

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్
డివై జేఏసీ చైర్మన్ ఎర్ర కృష్ణ జాంభవ్
ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:



దేవరకొండ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పులే 197 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ , డి వై జె ఎ సి చైర్మన్ ఎర్ర కృష్ణ జాంభవ్, మాట్లాడుతూ మనుష్యులను చతుర్వవర్ణాలగా విభజిస్తూ పాలిస్తున్న సమయం,మనిషిని మనిషిగా చూడలేని సమాజం, కులాల దొంతరల మధ్య నలుగుతున్న సందర్భంలో సంప్రదాయ ,కట్టుబాట్ల పెరుతో సాంఘిక దూరచారాల చీకటిలో ఉదయించిన ధ్రువతార మహాత్మా జ్యోతిరావు పూలే అంతేకాకుండ గొప్ప సంఘసంస్కర్త,భారతదేశ నవయుగ వైతాళికుడు.జ్యోతిరావు పూలే 11 ఏప్రిల్ 1827 న మహారాష్ట్ర లోని సతార జిల్లాలో జన్మించారు.మొదట ఆయన తండ్రి గోవిందరావు కూరగాయల వ్యాపారం చేయడంతో పాటు పూల వ్యాపారం చేయడంతో ఇంటి పేరు పూలే గా వచ్చింది.1848 లో తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో తాను బి.సి.లో మాలి కులానికి చెందినవారు కావడం వల్ల కుల వివక్షకు గురి అయ్యాడు. అక్షణం నుండి కుల వివక్షత నిర్మూలన కోసం కంకణం కట్టుకొని కుల కుట్రలను ఛేదించారు. మత ఛాందస బావలపై పోరాట బావుట ఎగర వేశారు .జ్యోతి బాపులే థామస్ ఫెయిన్ నుంచి చాలా స్ఫూర్తి పొందారు.ఆయన రాసిన పుస్తకం రైట్ ఆఫ్ మ్యాన్ తనని ఎంతో ప్రభావితం చేసింది. మనిషిని మార్చేది విద్యే అని చెప్పి విద్య కోసం ఎంతో కృషి చేసారు. దీనిలో స్త్రీ విద్య చాలా ప్రాధాన్యత సంతరించుకుంటుదని బాలికల విద్యకు పెద్దపీఠ వేసారు.1848 ఆగస్టులో బాలికల పాఠశాలను ఏర్పాటుచేసి తన భార్య సావిత్రినే టీచర్ గా చేశారు ఈ విధంగా ఇద్దరు కూడా విద్యకోసం పాటుపడ్డారు.1873 సెప్టెంబర్ 24 న సత్యశోదక సమాజాన్ని స్థాపించారు శూద్రులను బ్రాహ్మణ చేరనుండి కాపడటమే దీని ఉద్దేశ్యం. జ్యోతి బాపులే గొప్ప గ్రంధకర్త తాను రచించిన గులాంగిరి పుస్తకం ఎంతోమందిని ఆలోచింపచేసింది. స్వేచ్ఛ,సమానత్వం, సోదరభావం పెంపొందించడా నికి కృషి చేశారు.సమాజాహితమే తన హితంగా మెలిగిన అసలు సిసలు అయిన సంఘసంస్కర్త ,మానావత్వమే తన మతంగా జీవించి చూపించిన ఆదర్శప్రాయులు పూలే. తాను 1848 సెప్టెంబర్ 24 న పరమవదించారు.

అందరు భూమి మీద జన్మిస్తారు.కొందరే అరుదుగా ప్రజల్లో గుండెల్లో జన్మిస్తారు.ఆ కొందరిలో ఒకరు మహాత్మ జ్యోతిరావు పూలే.తాను బౌతికంగా చనిపోయిన భారతదేశ చరిత్రలో , చిరస్మరనియులు మహాత్ములు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టార్ జంతుక లింగం, గోగికర్ సురేష్, జగదీశ్, మద్దిమడుగు మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు బెల్లంపల్లిలో పెద్దపల్లి ఎంపీ

# నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుల సమావేశం

హాజరుకానున్న మంత్రులు సీతక్క శ్రీధర్ బాబు
గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాలు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా.బెల్లంపల్లి లో శుక్రవారం. పెద్దపెల్లి నియోజకవర్గం కాంగ్రెస్.ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ వేలూరు జరగబోయే ఎన్నికల సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క.పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష్మణ్ ,చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ పెద్దపెల్లి శాసనసభ్యులు విజయ రామారావు జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు సురేఖ బెల్లంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గడ్డం వినోద్ రేపు జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరుకానున్నారని నియోజకవర్గంలోని అన్ని మండలాలు ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని బెల్లంపల్లి

మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు ఈ సందర్భంగా తెలియజేసినారు, ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తుంగల మల్లేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ గెల్లి జయరామ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ బాయ్, సీనియర్ నాయకురాలు పద్మారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల సంజీవరెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ గౌస్ బాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన మల్లేష్, మంతెన కొమురయ్య, ధర్ని సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ పొట్ల సురేష్, మాజీ కౌన్సిలర్ కన్యసింగ్, మత్తమరి సత్తిబాబు, మాజీ ఉపసర్పంచ్ గోగల రాజేశం, గజ్జల కృష్ణ, సజ్జు భాయ్, సిహెచ్ రాజనర్సు, ఎన్ దేవయ్య, రాజరత్నం, బి అంజయ్య, ఆర్ వెంకటి, కే రాజలింగు, డి సంజీవ్, జగన్, స్వామి, ఏ కిషన్, బి తిరుపతి, ఈ సత్తయ్య, జుమ్మరి నారాయణ, నాగేందర్ గౌడ్, కేశవేణి ఐలు, ఎం శ్రీనివాస్, పి రాజేందర్, బబ్లు, ఏం రాజమల్లు, పి శ్రీనివాస్, డి వెంకటి, ఎస్ రాజబ్రహ్మం,



సిహెచ్ లింగమూర్తి, పి వెంకటేష్, ఏ శివ, జి రమేష్, ఈ కిష్ట స్వామి, ఎండి సంజు, లక్ష్మణ్, ఉదయ్ సింగ్, సింగాడి, తదితరులు పాల్గొన్నారు

## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతి రావ్ పూలే 198 వ జయంతి ఉత్సవాలు, ఘనంగా నివాళులు

ప్రజా గొంతుతో ఏప్రిల్ 11 ప్రతినిధి :

సిరిందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణం లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతి రావ్ పూలే 198 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా సత్కరించి, నివాళులు అర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలే సామాజిక తత్వవేత్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు, అస్పృశ్యత నివారణకు నిరంతరం శ్రమించిన మహాత్ముడు. నేటి సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని బహుజనులు అందరూ ఐక్యమై రాజ్యాధికారం కోసం పోరాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బిసి సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చొల్లేటి బాస్కారాచారి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమాచారి, బి సి టి ఏ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాజ్ మల్ల నాగయ్య ముదిరాజ్, టి హెచ్




ఎం డి ఎస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, బిసి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పున్న శ్రీను, స్వర్ణ కారుల సంఘం అధ్యక్షుల సరిగిద్దె విటాలాచారీ, ఆర్య వైశ్య సంఘం నాయకులు ఆలంపల్లి శ్రీనివాస్,పున్న వెంకటేష్, శ్రీనివాస్ చారి, వనం బుచ్చయ్య, అంకూరీ అశోక్, పెరికేటి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### హక్కుల కోసం పోరాడిన ఘనుడు మహాత్మ జ్యోతిరావు పూలే

ప్రజా గొంతుక ఏప్రిల్ 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండల కేంద్రంలో భారత ప్రధాన సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం సిపిఎం పార్టీ కార్యాలయం లో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘ సేవకుడైన పూలే మహారాష్ట్రకు చెందిన వాడు ఆయన భారత దేశంలో కులావివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం పేద అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారని అన్నారు.సమాజంలో సగ భాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి తెలుగు స్త్రీలు విద్యావంతులు కావాలని 1948 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాదని అన్నారు.ఈ పాఠశాలలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం అస్పృశ్యులకు కూడా బోధించవలసి రావడంతో ఉపాధ్యాయులే వారు ముందుకు రాలేదు చివరకు జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రి సావిత్రి బాయి పూలే కు విద్య నేరప్పించి



మెట్టమెదటి ఉపాధ్యాయురాలు చేసి సమాజంలో మహిళలు కు విద్య అందించాల

అని అన్నారు.కుల నిర్మూలన అంటరానితనం సమాజ దోపిడీ వ్యతిరేకంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఉద్యమించారని మహాత్మ జ్యోతిరావు పూలే ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పూకంటి రవికుమార్,నిమ్మల మధు,గడ్డం వెంకటేశ్వర్లు,వర్సా శ్రీరాములు,కుర్సం ముత్యాలు,అమర్నాథ్ సున్నం నాగులు,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ప్రార్థన ల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేయం ప్రతాప్





ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పండుగ సందర్భంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ ఈద్గా వద్ద జామ మసీద్ మహమ్మదీయ మసీద్ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ప్రార్థనలకు వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

కె.యం. ప్రతాప్ విచ్చేసి ఈద్-ఉల్-ఫితర్ కి నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు ప్రతాప్. అల్లా అందరిని చల్లగా చూడాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జామ మసీద్ మహమ్మదీయ మసీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాజమియా, సలహాదారులు హమీద్,ఉపాధ్యక్షులు అబ్దుల్ జలీల్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మమ్మద్ అన్సార్, కోశాధికారి మహమ్మద్ జహీర్ ఖాన్, కార్యనిర్వక కార్యదర్శి షేక్ బాబుమియా, మహమ్మద్ వాజిద్, అబ్దుల్ ఖాదర్, షాకీర్, సాజిద్, మహమ్మద్ అబ్బాస్ తదితరులు ఈ యొక్క సామూహిక ప్రార్థనలో గాంధీనగర్, నందానగర్,బిజిఆర్ నగర్ భగత్ సింగ్ నగర్, మారుతి నగర్, విజయనగర్ కాలనీ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గిరిజన ఆశ్రమ పాఠశాలలకు నిధులు విడుదల చేయాలి

2023 - 2024 అకాడమీక్ సంబంధించిన
ఒక్క డైట్ బిల్లు కూడా ఇంతవరకు కేటాయించలేదు

వాడన్లు,హెచ్ఎంలు అప్పులు చేసి గిరిజన ఆశ్రమ పాఠశాలలను నడిపిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 350 నుండి 850 వరకు విద్యార్థులు ప్రతి ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్నారు. ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ చూపెట్టి వారికి అన్ని విధాలుగా చదువుతోపాటు,మంచి భోజనం పెడుతున్నారు. కానీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలల పైన ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. 2023 - 24 సంవత్సరానికి సంబంధించిన ఒక డైట్ బిల్లు కూడా ఇంతవరకు ప్రభుత్వము విడుదల చేయకపోవడం బాధాకరమని పలువురు వాడన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పులు చేసి ఆశ్రమ పాఠశాలలను నడిపిస్తున్నారు. ప్రభుత్వానికి పలుమార్లు బిల్స్ ప్రతినెల పంపించిన ఇంతవరకు స్పందించక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజన ఆశ్రమ పాఠశాలలకు నిధులు కేటాయించి పాఠశాల వాడన్లను,హెచ్ఎం లను ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం వెంటనే డైట్ బిల్లులు విడుదల చేయకపోతే, తీసుకున్న అప్పులు మేము కట్టకపోతే వాటి బాధలను భరించలేక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాల వాడన్లు, హెచ్ఎం లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## వలిగొండలో ఘనంగా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 11 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ. జ్యోతిరావు పూలే గొప్ప సాంఘిక విప్లవకారుడని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్ బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ అసెంబ్లీ అధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్. బొడిగె సుదర్శన్ వేముల నరేందర్ కొత్త వెంకటేశం . బోగారం దాసు.ఎడవెల్లి చందు సారయ్య ప్రశాంత్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేయం ప్రతాప్ ను కలిసిన పట్నం మహేందర్ రెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కుత్బుల్లాపూర్ గ్రామంలోని ప్రతాప్ నివాసంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్ గౌడ్ వివిధ కాలనీల బస్తీల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు



-కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి...

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని ముస్లిం మైనారిటీ సోదరులు రంజాన్ పర్వదినం పండుగ సందర్భంగా గురువారం భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వారందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతీ ఒక్కరు కూడా సోదర భావంతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట





జమ్మికుంటలో విద్యుత్ ఉద్యోగులు ఘనంగా జరుపుకోవడం జరిగింది. యొక్క కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్. విద్యుత్ బిసి సంఘం అధ్యక్షులు కోడెపాక. ఐలేష్ విద్యుత్ ఎస్సీ ఎస్టీ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు మారపెల్లి. సంజీవరావు విద్యుత్ ఎస్సీ ఎస్టీ హుజురాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ రౌత్ .వేణుగోపాల్ 327 యూనియన్ హుజరాబాద్ డివిజన్ అధ్యక్షులు విజ్జి గిరి. అంజయ్య 1104 యూనియన్ డివిజన్ సెక్రెటరీ పుల్లూరి. సంపత్ సీనియర్ లైఫ్ ఇన్స్పెక్టర్ దబ్బేట .సంపత్ తలగంప. రాములు లైన్మెన్ మచ్చ గిరి. సుదర్శన్ వడిగా. శ్రీనివాస్ మహేశా .రవి అసిస్టెంట్ లైన్మెన్లు దొడ్డే .భాస్కర్ కోడం. రాధాకృష్ణ చల్లా. మహేందర్ రెడ్డి మెడుదుల. శ్రీనివాస్ జూనియర్ లైన్మెన్ పాక .వెంకటేష్ లక్ష్మణ్ అన్ మ్యాన్ శ్రావణ్ బిల్ కలెక్టర్లు సతీష్, కుసుంబా. సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదర సోదరీమణులకు “రంజాన్” పర్వదిన శుభాకాంక్షలు.



ప్రజాగొంతుక //ప్రతినిధి //

మహేశ్వరం ఏప్రిల్ 11 (చిక్కిరి శ్రీకాంత్)

అమీర్పేట్ గ్రామం ముస్లిం సోదర సోదరీమణులకు “రంజాన్” పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన అమీర్పేట్ గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ఎ%కే జె .ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు ఏ రాజేందర్ లి మరియు లిఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ బాలరాజ్ లి మరియు లిజడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్ లి మరియు లిఅమీర్పేట్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి ఎర్ర నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.... ముస్లిం సోదర సోదరీమణులకు మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ షఫీ జానీ కి హృదయపూర్వకంగా ఈరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు



-ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను అచ్చంపేట నియోజకవర్గంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



ప్రజా గొంతుక /కేసముద్రం/ ఏప్రిల్/ 11

కేసముద్రం మండల కేంద్రంలో ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడు సత్యశోధక సమాజ్ వ్యవస్థాపకుడు ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొందించిన దార్శనికుడు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్, బండారు దయాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ల యాదవ రెడ్డి, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,తరాల సుధాకర్,నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట్ రెడ్డి, కొండ సురేష్, బాబురావు, చరణ్ గౌడ్, మహేష్, మునిష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు..

## బీసీ జాక్ ఆ ధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి దినోత్సవం



ప్రజా గొంతుక /కేసముద్రం/ ఏప్రిల్ /11

కేసముద్రం మండల కేంద్రంలో పూలే విగ్రహానికి బీసీ జాక్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే 197 వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరపడం జరిగింది. బీసీ జాక్ కన్వీనర్ కొలిపాక వెంకన్న పూలేకు పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా గురువు, సంఘసంస్కర్త , బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటం తన ప్రధమ కర్తవ్యం గా భావించి ప్రజలను చైతన్య పరిచిన సంఘసంస్కర్త, మహనీయుడు ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,మహాత్మ జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా ఆయన తెలిపినాడు. అంతేకాకుండా తన భార్యకు విద్యను అందించి తద్వారా పాఠశాలలను స్థాపించి, రాత్రి బాడులను ఏర్పాటు చేసి దళితులకు, స్త్రీలకు విద్యను అందించినాడు. పునర్వివాహాలను, వితంతు వివాహాలను చేసినాడు. లింగసమానత్వాన్ని కోరుకున్నాడు. మూఢనమ్మకాలను ప్రారదోలాడు. నేడు దేశంలో మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన లో రాజకీయ పార్టీలు వెనుకడుగు వేసినట్లు కనపడుతుంది . బహుజనుల రాజ్యాధికారంతోనే మహాత్మ జ్యోతిరావు పూలే కు ఆయన ఆశయాలను సాధించడంలో ఆయనకు మనం అందించే గొప్ప నివాళి అని సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు సామల నరసయ్య, రామడుగు వెంకటాచారి, కంచ వెంకన్న, పోకల శ్రీనివాస్, చాగంటి కిషన్, పరంకుశం, కుమారస్వామి, మోడం వెంకటేశ్వర్లు ,తుంపిల్ల వెంకన్న ,రామచంద్రు మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంజాన్ పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రంగారెడ్డి నగర్ 127 డివిజన్ గాంధీ నగర్ లోని ఈద్గా మహమ్మదీయ లో ముస్లిం సోదరులు నిర్వహించిన పవిత్ర రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలు అందుకోవాలని ఆకాంక్షించారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే ఈ రంజాన్ పండుగను ముస్లింలు అందరూ తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజా మియా బాబు మియా జలీల్ మహ్మద్ అన్సార్ పాషా వాజీద్ షాకీర్ ఫుర్కాన్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయ వృత్తి శక్తివంతమైంది.టీవీ5 యాంకర్ నందిని



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

పాత్రికేయవృత్తి ఎంతో శక్తివంతమైంది. ప్రజలు తమ బాధలు వారికి చెప్పుకుంటే తీరుతాయని సహాయం చేస్తారనే నమ్మకం బాధితులకు కలిగించాలని ప్రముఖ గాయని టీవీ5 యాంకర్ తీన్మార్ మల్లన్న శిష్యురాలు నందిని అన్నారు. చర్లలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ను గురువారం సందర్శించారు. ప్రస్తుత జర్నలిజం తీరుతెన్నులు నందిని వివరించారు. నందిని గాయనిగా ప్రముఖ న్యూస్ ఛానల్ టీవీ5లో వ్యాఖ్యాతగా తన అనుభవాలను ఆమె వివరిస్తూ ఈ రంగంలో అడుగుపెట్టేందుకు దారితీసిన పరిణామలను నందిని స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులకు చెప్పారు. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ కు ఒక జర్నలిస్టుగా తన పూర్తి సహకారాన్ని అందిస్తానని నందిని అన్నారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు నందినిని ఘనంగా సన్మానించారు.



## రంజాన్.ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్



ప్రజా గొంతుక న్యూస్.

రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మైనార్టీ సోదరులకు ఈద్గా వద్దకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పవిత్ర పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ తరపున ముస్లిం సోదరుల కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేసినారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి పల్లె రాజు రఘునాథ్ రెడ్డి ముస్లిం సోదరులు మత పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పోరాడే జహంగీర్ ను ఎంపీగా గెలిపించండి.

పాలడుగు భాస్కర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 11 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

నిరంతరం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను ఎంపీగా గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు

గురువారం. వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో సిపిఎం మండల నాయకులు తుర్కపల్లి సురేందర్,ఏలే కృష్ణ, కందడి సత్తిరెడ్డి ల అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న భాస్కర్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు పరిధిలో అనేక ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలను నిర్వహించడం జరిగిందని ఆ పోరాటాలకు సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఎండి జహంగీర్ సారథ్యం వహించి నడిపించారని అన్నారు

ఈ ప్రాంతంలో ఉన్న మూసి జల కాలుష్యం పై జిల్లా వ్యాప్త పాదయాత్ర నిర్వహించారని మూసి పరివాహక ప్రాంతంలో గోదావరి జలాలను అందించాలని డిమాండ్తో అనేక పోరాటాలు నడిపారని అన్నారు స్థానికంగా ఉన్న పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పోరాటం నిర్వహించారని తెలిపారు నేడు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే వారు ప్రజలకు ప్రతినిధిగా కావాలని దానికి అన్నింటిలో అర్హుడుగా జహంగీర్ ఉంటాడని అన్నారు ప్రజలందరూ ఎన్నికల్లో ఒకసారి ఆలోచించాలని ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జాంగిర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ నారి ఐలయ్య పైళ్ల ఆశయ్య లు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఏర్పడ్డప్పటినుంచి సిపిఎం ఎంపీగా పోటీ చేస్తున్నామన్నారు ఈ ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల కోసం నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించామని కార్మికుల,రైతుల,కూలీల పక్షాన వారి



హక్కులకై పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని కోరారు మిగతా పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఏనాడూ ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యల కోసం పోరాడిన పరిస్థితి లేదన్నారు వారికి భువనగిరి పార్లమెంట్ పట్ల సమస్యల పట్ల ఏమాత్రం అవగాహన లేదన్నారు

ఈ సమావేశంలో మండలం కార్యదర్శి.సిరిపంగి స్వామి.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,మెరుగు వెంకటేశం,మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు వాకిటి వెంకటరెడ్డి కొండే కిష్టయ్య బుగ్గ చంద్రమౌళి కవిడే సురేష్ దుబ్బ లింగం కర్ణ కంటి యాదయ్య కల్యూరి ముత్యాలు,పట్టణ కార్యదర్శి గార్దసు నర్సింహ,తో పాటు వివిధ శాఖ కార్యదర్శిలు,ముఖ్య నాయకులు, పార్టీ సభ్యులు,పాల్గొన్నారు

## లో ఘనంగా రంజాన్ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల పరిధి లో ని బొంపల్లి గ్రామములో పవిత్ర రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.గురువారం స్థానిక ఈద్గా ఆవరణలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన అనంతరం అలాయ్ బలయ్ తో హిందూవులు, ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం మత సామరస్యనికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుల మతాలకు అతీతంగా రంజాన్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు,మాజీ ఎంపీటీసీ వెంకట్, మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, గ్రామ పెద్దలు నర్సింహ రెడ్డి,అంతిరెడ్డి, శేఖర్,బాల్రాజు, బెస్తసతయ్య,రామన్న మాదిగ, మైనారిటీల సోదరులు బాబర్,షెఫీ,షేరఖాన్,మొయిజ్, హైమద్, బషీర్,ఇంతియాజ్, ముబెర్, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలూరు గ్రామంలో విద్యార్థులకి కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్




ప్రజాగొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// ఏప్రిల్ 11 (చిక్కిరి శ్రీకాంత్)

పదవతరగతి మరియు ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత చదువులకి ఎలాంటి కోర్స్ తీసుకోవాలి అని విషయంపైన అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది..తుమ్మలూరులోని గ్రామంలోని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకి ఎదగాలని, వారు చదువులో ఎలాంటి ఆటంకం కలగకుండా వారి అభిరుచికి తగ్గట్టుగా ఎలాంటి కోర్స్ తీసుకోవాలి, ఆయా కోర్సులలో ఎలాంటి జాబ్ అవకాశాలు ఉంటాయనే విషయంపైన అవగాహనా కల్పిస్తూ ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ లభిశెట్టి. మహేష్ కెరీర్ గైడెన్స్ సెషన్ తీసుకోవడం జరిగింది.ఇష్టమైన కోర్స్ తీసుకోని 5 సంవత్సరాలు కష్టపడితే రాబోయే 50 సంవత్సరాలు సంతోషంగా ఉండొచన్నారు..విద్యార్థులు ఎప్పుడు తెలివితేటలతో కూడిన పని చేయాలని, కానీ శారీరక శ్రమతో ఉండే జాబ్ సంపాదిస్తే మనం రిటైర్ అయ్యేంత వరకు ఇంకా శ్రమతో కూడినపనిచేయాల్సివస్తుందన్నార.

అలాగే విద్యార్థులు మొబైల్ వాడకం తగ్గించాలని, ఏకగ్రాతతో చదివి ఉన్నత స్థానాలకి ఎదగాలన్నారు..మన ఊరు- మన బడి బృందం సభ్యులు యాదగిరి ఆధ్వర్యంలో ప్రముఖ ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి విద్యార్థులకు ఈరోజు ఈ కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు లిభిషేట్టి. మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు కెరీర్ లో నచ్చిన కోర్స్ తీసుకొని, ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఆ దిశగా కృషి చేయాలన్నారు. ఇలా ఉన్నత లక్ష్యాలని పెట్టుకొని, పట్టుదలతో ముందుకు వెళ్తే జీవితంలో ఉన్నతగా స్థానాలకి చేరుకోవచ్చున్నారు.తల్లితండ్రులు, పెద్దల చెప్పిన మాటలు గౌరవిస్తూ విద్యార్థిలు క్రమశిక్షణతో ముందుకు నడవాలన్నారు.అనంతరం తుమ్మలూరు గ్రామ విద్యార్థులు, మన ఊరు-మనబడి బృందం సభ్యులు యాదగిరి ఇంపాక్ట్ ట్రైనర్ మహేష్ ని శాలువాతో సత్కరించారు.

## లౌకిక వాదానికి, మతసామరస్యానికి ప్రతీక రంజాన్



### -పెద్దపులి నాగారం గ్రామంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం// ఏప్రిల్ 11 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో పవిత్ర రంజాన్ మాసంలో లిఖుర్ఆన్ అవతరింప చేయబడిన నెల, ముస్లీం సమాజానికి మార్గదర్శకం, అందులో సన్మార్గం తో పాటు, సత్యాసత్యాలను వేరుపరిచే స్పష్టమైన నిదర్శనాలు ఉన్నాయి, లిక్రమశిక్షణ దాతృత్వం,ధార్మిక చింతనలతో చేపట్టిన ఈ నెల రోజుల ఉపవాస దీక్షను షల్వాల్ మాస నెలవంక దర్శనంతో ముగించుకొని, ఈరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగారం గ్రామంలో రంజాన్ పండుగ ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇబ్రహీం ఖాన్ , ఉస్మాన్ ఖాన్,యూసఫ్ ఖాన్, అఫ్జల్ ఖాన్,బిస్మిల్లా ఖాన్, నయీం ఖాన్,ఆంజత్ ఖాన్, రహ్మత్ ఖాన్,షాబుద్దీన్ ఖాన్,ఘని ఖాన్, ఆఫ్రోజ్ ఖాన్, ఫిరోజ్ ఖాన్ ,గ్రామ పెద్దలు యువకులు అందరూ పాల్గొన్నారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరిక

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,14వ డివిజన్ కార్పొరేటర్ కర్నేటి రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, సీనియర్ నాయకులు బాల వెంగయ్య చౌదరీ,ఎన్ ఎమ్ సీ బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ నాగరాజ్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేందర్ రెడ్డి మరియు కార్యక్రతలు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.

ఏఐసిసి సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షి నాయకులకు కండువాలు వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నీ విధాలుగా దివాళా తీసి వారి కుటుంబం మాత్రం వేల కోట్లు దోచుకుని తెలంగాణ ఉద్యమకారులను కూడా పట్టించుకోలేదని ఇప్పుడు ఫలితాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు.

అందుకే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పార్టీని వీడుతున్నారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను ప్రజలందరూ స్వాగతిస్తున్నారని ఆ ఫలితాలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ద్వారా నిరూపితం అవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, టిపిసీసీ ప్రధాన



కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, వెంగయ్య చౌదరీ, రమేష్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, తలారి సాయి ముదిరాజ్, యువ కిరణ్, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో.మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..





ఏపిఎంఎస్.రాష్ట్ర కన్వీనర్..బాకారం లావణ్య.

యాదాద్రి భువనగిరి జిల్లా. ఏప్రిల్ 11. ప్రజా గొంతుక ప్రతినిధి

అంబేద్కర్ పూలే మహాజన సంఘం. ఏపీ ఎంఎస్. మహిళ విభాగం రాష్ట్ర కన్వీనర్ బాకారం లావణ్య ఆధ్వర్యంలో. భువనగిరిలో. మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి. నివాళులర్పించి. ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాకారం లావణ్య మాట్లాడుతూ

మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త. సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై. అలుపెరుగని పోరాటం చేసి. వెనుకబడిన. బడుగు బలహీన వర్గాలకు. మహిళలకు విద్య చదువు అవసరం కల్పించిన. గొప్ప సంఘసంస్కర్త. మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కూడా పోరాటం చేసి. తన భార్య అయినటువంటి మహాత్మ సావిత్రిబాయి పూలే. తల్లిని పేద ప్రజలకు విద్యను. అందించే విషయంలో ప్రోత్సహిస్తూ. ముందుకు నడిపిన టువంటి వ్యక్తి ఆత్మ జ్యోతి రావు పూలే అని అలాంటి మహానీయుల. ఆశయ సాధనలో అడుగులు ముందుకు వేస్తూ నడవాల్సిన అవసరం కచ్చితంగా ఉంది అని. మహిళా లోకం మహిళా సమస్యలపై. కదం తొక్కుతూ. సావిత్రిబాయి పూలే. రమాబాయి ఆశయ సాధన కోసం పాటుపడాలని అన్నారు

# లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీక రంజాన్ చిక్కిరి శ్రీకాంత్

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా చిక్కిరి శ్రీకాంత్

ప్రజా గొంతుక//ప్రతినిధి// మహేశ్వరం// ఏప్రిల్ 11

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో రంజాన్ వేడుకలలో పాల్గొన్న శ్రీకాంత్

పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్‌ను పురస్కరించుకుని ముస్లిం సమాజానికి తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు "చిక్కిరి శ్రీకాంత్"" శుభాకాంక్షలు తెలిపారు. ఖురాన్ బోధనల ప్రభావం సమాజంపై ఎంతగానో ఉంటుందని, రంజాన్ మాసంలో చేపట్టిన ఉపవాస దీక్షలు స్వీయ క్రమశిక్షణ, జీవితంపట్ల సానకూల దృక్పథాన్ని కలిగిస్తాయన్నారు. సహనం, పరోపకారం, త్యాగం వంటి మానవీయ విలువలు రంజాన్ మాసం పెంపొందిస్తుందని పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలు అందుకోవాలని ఆకాంక్షించారు. అన్ని సేవలకు మించి మానవసేవ అత్యున్నమైనదని చాటి చెప్పే రంజాన్... లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీక అన్నారు. పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దానధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా కలిసిమెలిసి సుఖసంతోషాలతో జీవించేలా అల్లా





ఆశీర్వదాలు ఉండాలని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా చిక్కిరి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు ప్రార్థించారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

పెద్దవంగర ఏప్రిల్ 11(ప్రజా గొంతుక )

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ జ్యోతిబా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు ఫులే (1827 ఏప్రిల్ 11 నుంచి 1890 నవంబరు 28 వరకు) జీవించి ఉన్నారు.ఒక భారతీయ సామాజిక కార్యకర్త,మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త,మహారాష్ట్రకు చెందిన రచయిత.అతను కులం పేరుతో తరతరాలుగా, అన్నిరకాలుగా అణచివేతకు గురెట్కన బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి,సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు

అని కొనియాడారు ఆయన భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం,పేద,అణగారిన,అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడాడు.ఆయన అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు వీరి యొక్క జీవిత చరిత్ర ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓరిగంటి సతీష్,బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం



నాయక్,పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ పన్నీరు వేణు,సీనియర్ నాయకులు సంకేపల్లి రవీందర్ రెడ్డి,జాటోత్ వెంకన్న,మెట్టు నగేష్,రాజు,సోమన్న,శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దైవ భక్తి గీతము ఆడియో విడుదల ఘనంగా దైవ సేవకుల సదస్సు




ప్రజా గొంతుక /మహబూబాబాద్/ ఏప్రిల్/ 11

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏసు శక్తి సహవాసం చర్చిలో బిషప్ లివింగ్ వాటర్ మరియు బిషప్ తల్లి షీబా అమ్మ అధ్యక్షతన జరిగిన దైవ సేవకుల సదస్సులో ముఖ్య అతిథులుగా ప్రముఖ అంతర్జాతీయ దైవ వర్తమానికులు అపోస్తలుడు ప్రవక్త పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరియు షారోన్ సిస్టర్ లు పాల్గొన్నారు

మహబూబాబాద్ జిల్లాలోని మరియు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన దైవ సేవకులను ఉద్దేశించి సువర్తమానము అందించారు. ప్రపంచంలోని అన్ని బాధ్యతలు కంటే దేవుని సేవ చేయడం గొప్ప ధన్యత అని అన్నారు. దైవ సేవ చేస్తున్న వారిని వాక్యము ద్వారా ఎంతో బలపరిచారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి రచించిన దైవ భక్తి గీతమును ఆడియో రిలీజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ,బాలు అద్భుతంగా భక్తి గీతాలను ఆలపించి దేవునిని మహిమ పరిచారు. ఈకార్యక్రమంలో బల్లెం మార్క్ , గుగులోత్ మంగీలాల్ , బొబ్బిలి వినోద్ , జిపి కమల్

## జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త



మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బుక్కపురం మహేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బుక్కపురం మహేష్ అన్నారు.గురువారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జై భారత్ రాష్ట్ర అధ్యక్షులు దున్న లక్ష్మేశ్వర్, మానవ హక్కుల సంఘం నేత పోలే నరేందర్, మాది స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు బర్పటి రాజు, బాబు,మల్లేష్, కడారి పరమేష్ మాదిగ (బ్రో), ప్రతాప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నియోజక వర్గంలో గురువారం నాడు హాలియా పట్టణ కేంద్రములో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మామిడి సైదయ్య జగన్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,లందరు కూడా మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో పనిచేయాలని ఈరోజు మనం ఈ సమాజంలో ఇంత గౌరవంగా బతుకుతున్నాం అంటే కారణం మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే పీడత వర్గాలైనటువంటి ప్రజల తరపున పోరాటం చేసి ఎంతో గొప్ప వారి జీవితాన్ని మన సమాజం కోసం జీవిత కాలం త్యాగం చేశారు మరి అలాంటి మహనీయుల సాక్షిగా మనందరం కూడా వారి ఆలోచనని ముందుకు తీసుకువెళ్ళాలని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు పోట్టేపాక శ్రీనివాస్ ధర్మసమాజ్ పార్టీ నాయకులు సతీష్ బాలకృష్ణ లింగయ్య అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి మండల నాయకులు జిల్లా రమేష్ రవి ఈశ్వర్ మహేష్ నాగరాజ్ నరేష్ ప్రతీక్ శ్రీకాంత్ గోవర్ధన్ తలారి శంకర్ మరియు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

-కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి డొనుక దర్గయ్య

తొర్రూరు ఏప్రిల్ 11 (ప్రజా గొంతుక )



బహుజనుల ఆరాధ్య దైవం మహనీయుడు జ్యోతిరావ్ పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య పిలుపునిచ్చారు.గురువారం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడు సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దర్గయ్య మాట్లాడుతూ బహుజనుల అభివృద్ధి చెందాలంటే అది ఒక విద్యాతోనే సాధ్యమని తెలిసి విద్యాలయాలు నిర్మించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు చదువుకోవడానికి కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.మహిళలకు కూడా తన సహచరి సావిత్రిబాయి పూలే తో కలిసి విద్య నేర్పించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. బహుజనులంతా సంఘటితంగా పోరాటాలకు సిద్ధమై బహుజన రాజ్యాధికార మే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు..

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**- జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని నెలరోజులు ఉపవాస దీక్షలు చేపట్టి ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జనగామ పట్టణంలోని సిద్దిపేట్ రోడ్ లో గల ఈద్గాలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి విచ్చేసి ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పండుగలు మన ఐక్యతకు నిదర్శంగా నిలుస్తాయని రంజాన్ ప్రతి ఇంట సుఖ సంతోషాలను కలిగించాలని ఆ అల్లాను వేడుకున్నట్లు తెలిపారు. జనగామ నియోజక వర్గ ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## కందుకూరు మండల యువజన విభాగం అధ్యక్షుడిగా తాళ్ల కార్తీక్



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//ఏప్రిల్ 11 చిక్కిరి (శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కందుకూరు మండలం యువజన విభాగం అధ్యక్షుడిగా తాళ్ల కార్తీక్ ను నియమిస్తూ నియమక పత్రాన్ని అందజేసిన మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర జ్ఞానం అందరికీ పంచిన సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే.



**-ఎమ్మెల్యే మేఘా రెడ్డి..**

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి ప్రజా భవన్ లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.

భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ అందించాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొనియాడారు. గురువారం పూలే జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిరక్షరాస్యురాలైన తన భార్య సావిత్రిబాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాద్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతిరావు పూలే కు దక్కింద న్నారు. నేటి యువత పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ, లక్ష్మీ రవి యాదవ్, మండల యువజన అధ్యక్షులు రవి కిరణ్, ఖిల్ల ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, చీర్ల శేఖర్, మనీగిళ్ల తిరుపతిరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



**బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానకుంట్ల పాండు.**

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి

బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు ఆధ్వర్యంలో భువనగిరి కేంద్రంలో స్థానిక జగదేవపూర్ చౌరస్తాలోగల మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద,మహాత్మా జ్యోతి రావు పూలే 197వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం పాటుపడాలని ఆయన అన్నారు. దళిత బహుజనల.అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు బట్టు రామచంద్రయ్య,జిల్లా ఇంచార్జి బోల్లేపల్లి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు బాసాని మహేందర్,ప్రధాన కార్యదర్శి గడ్డం వీరస్వామి,జిల్లా కోశాదికారి కొరబోయిన పాండు,ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గందమల్ల లింగస్వామి,యాదగిరి గుట్ట మండల అధ్యక్షులు పొట్ట వెంకటయ్య,సీనియర్ నాయకులు వద్దేపల్లి దాసు,బాలరాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయని కాంగ్రెస్ పార్టీ నాయకులకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు మాజీ మంత్రి.

**పదవుల కోసం పరిగెత్తే రకం కాదు నేను**

**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం// ఏప్రిల్ 11 (చిక్కిరి శ్రీకాంత్)



బిఆర్ఎస్ పార్టీ కందుకూరు మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే

**చలో చేవెళ్ల పిలుపునిచ్చిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు మంత్రిగారు మాట్లాడుతూ ఏప్రిల్ 13వ తారీకు నాడు సాయంత్రం నాలుగు గంటలకు చేవెళ్లలో జరగబోయే భారీ బహిరంగ సభకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఇట్టి సభ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలని ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలని అంతేకాకుండా పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలవబోతున్నామని ముఖ్యంగా చేవెళ్ల పార్లమెంట్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించినటువంటి బహుజన జాతి బిడ్డ, ముదిరాజ్ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ నుంచి అతి భారీ మెజార్టీతో గెలిపించి మన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దామని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు పార్టీని వదిలినంత మాత్రాన ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, సబితాఇంద్రా రెడ్డి కరుడుగట్టిన కార్యకర్తలు ఎక్కడ చదరలేదని వారందరూ మహేశ్వరం నియోజకవర్గం లో సబితమ్మ వెంటే ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మహేశ్వరం నియోజకవర్గంలో గడ్డు కాలం అని సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు వాట్స్ సభ్యులు మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సబితా ఇంద్రారెడ్డి అభిమానులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా లో ఘనంగా రంజాన్ పండగ వేడుకలు

**- ఈద్గా దగ్గర భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు.**

**- ముస్లిం లకు ఈద్ ముబారక్ చెప్పిన ఎమ్మెల్యే మేఘారెడ్డి,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి.**

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా




వనపర్తి జిల్లా లో గురువారం భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలో ని ముస్లిం లు నూతన వస్త్రాలను ధరించి ఊరేగింపు గా ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు చేశారు. వనపర్తి పట్టణంలో వేలాది మంది ముస్లింలు ఈద్గా దగ్గర కు భారీ గా తరలి వెళ్లారు. అయితే, వివిధ పార్టీ లకు చెందిన నా యకులు ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు ముగిసిన తరువాత ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి లు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులను కలుసుకుని అప్యాయతతో ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పి కరచాలం చేశారు. అదే విధంగా బీఆర్ ఎస్ , బిజెపి, టీడీపీ , అఖిల పక్ష ఐక్య వేదిక నాయకులు హిందూ ముస్లిం లు భాయి భాయి అంటూ పలుకరించుకుని ఆనందం పంచుకున్నారు."ఈద్ ఉల్ ఫితర్" వేడుకలను వనపర్తి జిల్లాలోని ముస్లిం ఈద్గా దగ్గర అందరు ఆనందముగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం లు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇంటిలిపాధి సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలను మించిన మానవ సేవ అత్యునతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకికవాదమునకు, మతసమరస్యానికి ప్రతికగా నిలుస్తుందని వివిధ పార్టీ ల నాయకులు చెప్పారు. ముస్లిం పవిత్ర గ్రంధము ఖురాన్ ఆవిర్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుకరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షనతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్ర పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి ,చిన్నారెడ్డి లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్, చీర్ల చందర్, బీ.కృష్ణ, కిరణ్ కుమార్, సతీష్ యాదవ్, బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకటరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాం, వనపర్తి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# మల్లు రవిని నాగర్ కర్నూల్ ఎంపీ గా భారీ మెజారిటీతో పిలిపిద్దాం

**- గద్వాల - మాచర్ల రైల్వే లైన్ ను సాధించుకుందాం.**

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి..**

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా మల్ల రవిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి పట్టణంలో ని నందిహిల్స్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎన్నికల బ్రోచర్ విడుదల చేసి మాట్లాడారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ స్థానం నుంచి బరిలో నిలిచిన డాక్టర్ మల్లు రవి ని ఏడు నియోజకవర్గాల ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. గత

నవంబర్ నెలలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు ఎలా కృషి చేశారో అంతకు రెట్టింపు గా కష్టపడి మల్లు రవి ని గెలిపించాలన్నారు. మల్లు రవి గెలుపు ఎంత ఖాయమో కేంద్రం లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం అంతే ఖాయమన్నారు. కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మిగిలిపోయిన పెండింగ్ ప్రాజెక్టు ల పనులను పూర్తి చేసుకోవచ్చన్నారు. అదే విధంగా చిర కాలంగా వనపర్తి ప్రజలు ఎదిరి చూస్తున్న గద్వాల మాచర్ల రైల్వే పనులను పూర్తి చేసుకోవచ్చని ఆయన చెప్పారు. అంతే కాకుండా వనపర్తి జిల్లా కు పారేస్ట్ యూనివర్సిటీ సాధించుకోవచ్చన్నారు. కేంద్ర నిధులతో వనపర్తి సెగ్మెంట్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని ఆయన చెప్పారు.గతంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి బీఆర్ ఎస్ పార్టీ ఎంపీలు గెలిచిన అభివృద్ధి శూన్యమన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలోనే బీఆర్ ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి కనిపించే వాడని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఐదేళ్ళ వరకు కన్పించకుండా పోయారని ఆయన విమర్శించారు. నిత్యం ప్రజల మధ్య న ఉండే మల్లు రవి ని పార్లమెంటు మెంబర్ గెలుపుంచుకోవాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ మాదిగ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు సంతోష్ తండ్రి మృతి



పెద్దవంగర ఏప్రిల్ 11(ప్రజా గొంతుక )

పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం చిన్నావంగర గ్రామం లోని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు పబ్బతి సంతోష్ తండ్రి పబ్బతి రామచంద్రు (60) మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి భౌతికకాయని పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదర్చార్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి ,బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు,సీనియర్ నాయకులు సాంకేపెల్లి రవీందర్ రెడ్డి,మెట్టు నగేష్,రాజు, సోమన్న,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రము లో నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నెక్కొండ ముస్లిం సోదరుల ఆహ్వాన మేరకు విచ్చేసి రంజాన్ పండగ వేడుకలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో టీ పీ సీ సీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,షేక్ షబ్బీర్ , కద్దుకఖీర్ పాయసం అందజేశారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు

# మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలు

**బహుజన మూర్తి పార్టీ భారత్ మూర్తి మోర్చా సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో, బహుజన మూర్తి పార్టీ భారత్ మూర్తి మోర్చా ఎల్ హెచ్ పి ఎస్ సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు, పరిగిలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు హరి నాయక్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు అభివృద్ధి చెందినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పి తన భార్య సావిత్రిబాయికి విద్యను నేర్పి భారత దేశంలోనే మొట్టమొదటిసారి మహిళలకి విద్యను నేర్పిన మహనీయుడు భారత జాతిపిత పోలే అన్నారు అదేవిధంగా సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రజలు అంకితభావంతో పనిచేసి వారి మార్గంలో ప్రయాణించాలని మాట్లాడడం జరిగింది మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితంలో నిరంతరం బ్రహ్మని జానకి వ్యతిరేకంగా పోరాటం చేసి ఈ దేశ మూల నివాళి బహుజనులకు పూర్తిగా విద్యను అందించాలని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వంలో హంటర్ కమిషన్కు దరఖాస్తు పెట్టి ప్రజలందరికీ సమాన చదువు ఉండాలని కొనియాడారు వారు భారతదేశం మహాత్మ జ్యోతిరావు పూలే నేను చనిపోయిన కూడా నా జీవాన్ని కానీ నా సమాధి పైన కానీ బ్రాహ్మణులకు కూడా నీడ కూడా పడవద్దు అని చెప్పి సమాజ ఉత్తరకుడు సంఘుసంస్కృత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు వారితో పాటు ఈ కార్యక్రమంలో



సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటయ్య బి.ఎం.పి దోమ మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్షుడు సత్తయ్య ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గణేష్ నాయక్ సత్తయ్య స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## మనిషి మహెూన్నతుడిగా తీర్చిదిద్దే విద్య ఒక్కటే - జ్యోతిరావు పూలే





# జ్యోతిబాపూలే గొప్ప సామాజిక విప్లవకారుడు

**పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు.**

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

పూలే జయంతి దేశవ్యాప్తంగా జరుపుతున్నారు. వారు చేసిన సంస్కరణలు గుర్తు చేసుకుంటున్నాం. వారి గొప్పతనం గురించి చెప్పడంతో పాటు వారి అడుగుజాడల్లో నడవాలని విజ్ఞప్తి చేశారు.

బోడేపూడి భవన్ లో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన పూలే జయంతి కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతనేని సుదర్శన్ మాట్లాడుతూ

పూలే చేసిన కృషిలో చదువు ప్రాముఖ్యతను గురించి మాత్రమే చెబితే సరిపోదు. సైన్స్ అంతగా అభివృద్ధి కానీ ఆ రోజుల్లో 150 సంవత్సరాల క్రితమే మూఢనమ్మకాలను వ్యతిరేకించాడన్నారు.. స్త్రీ సమానత్వాన్ని కోరాడు, తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు చెప్పాడు. ఆమె ద్వారా శూద్ర, అతిశూద్ర మహిళలకు అనేక అవమానాలు భరించి చదువు నేర్పించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ ఉద్యమాలు చేశాడు, రైతు బాగుండాలని వ్యవసాయ సంస్కరణలు ప్రతిపాదించాడు. అనేక సంస్కరణలు చేసి మహాత్మా బిరుదు పొందాడు. వారు చేసిన వాటిని ఆచరించి అందరికీ ఆదర్శంగా ఉండడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ పో న్నం వెంకటేశ్వరరావు

మాట్లాడుతూ సిపిఎం పార్టీ కార్మిక వర్గ పోరాటాలతో పాటు సామాజిక వర్గ పోరాటాలను జమీలిగా నిర్వహిస్తుందని సామాజికంగా అణచి వేయబడుతున్న వర్గాలకు సిపిఎం అండగా



ఉద్యమాలు నిర్వహిస్తున్నా మనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి మండవ పనింద్రకుమారి మద్దాల ప్రభాకర్ తేలపుల రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు పడకంటి మురళి వట్రానపు మధు నాయుడు శ్రీరాములు కుక్క మోహన్ రావు దొంతి వీరాచారి కిషోర్ బాజినేని వెంకట నరసయ్య చేయ గుండి వెంకాయమ్మ మరియు ఇతరులు పాల్గొని జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

## జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డి

ప్రజాగొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// ఏప్రిల్ 11 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో సమాజంలో అణగారిన అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా సేవలను స్మరించుకుంటూకి ఘన నివాళి అర్పించిన బిమాజీ మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మరియు అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు , కార్యకర్తలు, సబితా ఇంద్రారెడ్డి అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## పూలే,అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి కొండేటి శ్రీను



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల జయంతి పురస్కరించుకొని నిర్వహించే జన జాతర ను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను తెలిపారు.జన జాతరలో భాగంగా ఈనెల 13న రక్తదాన శిబిరం, నిర్వహించడం జరుగుతుందని 14న బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 77 ఏళ్ల స్వాతంత్ర భారతం దళితుల స్థితిగతులపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలుగా దేశంలో దళిత బహుజన వర్గాలపై దాడులు పెరిగాయని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద రాజ్యాంగాన్ని అమలు పరచాలని దేశంలో కుట్రలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ఎలాంటి పాత్ర లేనివారు బిజెపి ఆర్ఎస్ఎస్ మనవాద భావజాలం కలిగిన వారు నేడు దేశభక్తి మాటలు వల్కపోస్తున్నారని ఇటువంటి మోసపూరిత మాటలను ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దళిత బహుజను ల స్థితిగతులు మారలేదని పూలే అంబేద్కర్ ఆశయ సాధన కోసం దళిత సంఘాలు ఐక్యంగా పోరాటాలకు ముందుకు రావాలని.. మనువాద కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిడమనూరులో పూలే అంబేద్కర్ జన జాతర, సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరం, సెమినార్లను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పోల రవి, బుజ్జ చిన్న, కందుకూరి కోటేష్, కోమండ్ల గురువయ్య, బొజ్జ పుల్లయ్య,మంద తిరుపతయ్య,జన్నపాల రమేష్,ఇంజమూరి శివ, కోదండ చరణ్ రాజు, తోటపల్లి బాల నారాయణ,బొజ్జ నాగయ్య,నాగిళ్ల కోటేష్ తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ సందర్భంగా వర్ధన్,రాజరాజేశ్వరి ఆశ్రమంలో బిర్యానీ అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా లోని దాదాజీ క్లినిక్ డాక్టర్ వలి కుమారులు సయ్యద్ అబ్దుల్ అజీజ్,సయ్యద్ రెహాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వర్ధన్ అనాధాశ్రమం పిల్లలకు బిర్యాని ఆహారంగా ఇవ్వడం జరిగింది.అలాగే రాజరాజేశ్వరి అనాధాశ్రమంలో కూడా బిర్యాని అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ప్రజలకు ఆహారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ వ్యవస్థాపక అధ్యక్షుడు జోగు భాస్కర్,నోముల మహేష్, సంగస్టాలిన్,జోగు ఉదయ్,సాయి, నరేంద్ర పవన్,దిలీప్,మను,నలిన్, ప్రశాంత్,అభినంద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గోపాల్ రెడ్డి ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...



మండలంలోని శాఖజిపురం పురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శిరమోని లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి గురువారం దశదిన కర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా గొల్లూరు శ్రీశైలం

**బిజెపి పార్టీ కోసం నా ఊపిరి ఉన్నంతవరకు పని చేస్తా శ్రీశైలం**

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//ఏప్రిల్ 11 (చిక్కిరి శ్రీకాంత్)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో నేడు గొల్లూరు శ్రీశైలం నీ మహేశ్వరం మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగయ్య యాదవ్, మహేశ్వరం ఎంపిపి కుండే వెంకటేష్, మండల శాఖ అధ్యక్షులు మాధవాచారి, పాండిచర్ బిజెపి కిషన్ మోర్చా బస్వా పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుదర్శన్ రెడ్డి, ఎస్టీ మోర్చారాష్ట్ర నాయకులు దేశ నాయక్, బిజెపి యువ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి:(విజయ్ కుమార్)

పరిగి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పరిగి పట్టణ కేంద్రంలో శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి అని కొనియాడారు మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం కృషి చేసిన సామాజిక దార్మనికుడు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే అని, వారి 195వ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలే నిలువెత్తు విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు సమాజంలో అనగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవాతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు కుల, లింగ వివక్షతకు చావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని, విద్యత ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు అంటూ రానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగుతాయని భావించి మొదట తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ కౌన్సిలర్ అర్చనరవికుమార్ యువ నాయకులు కృష్ణ, నితిన్, యాదయ్య, ప్రవీణ్, నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త



**దళిత యువజన సంఘం మాజీ అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్, నాగని వెంకట్ రాములు**

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో దళిత యువజన సంఘం మాజీ అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్, నాగని వెంకట్ రాములు, పంచాయతీ కార్యదర్శి సాలెటి రవి కుమార్ ఘంటసాల పెంటయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు క్రీడాకారులు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సంఘం సభ్యుల సమక్షంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం సభ్యులు భీంసేన్,రవి, యాది,జానీ, భాను, వెంకటేష్, వెంకట్,మురళి,నరేష్,మోహన్,సచిన్, మహేష్, శ్రీను, శ్రీనివాస్,పార్థు,తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టి ఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజక వర్గ, పట్టణ కేంద్రంలో పి ఆర్ టి యు టి ఎస్ పరిగి మండల శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలు పరిగిలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు టిఎస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ మాట్లాడుతూ,సమాజంలో స్త్రీ లు అభిహృది చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, చెప్పి తన భార్య సావిత్రి బాయి కి విద్యను నేర్పి భారత దేశంలోనే మొట్టమొదటి సారి మహిళలకి విద్యను నేర్పిన మహనీయుడు పూలే అన్నారు.అదేవిధంగా సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మాన ఉపాధ్యాలు అంకిత భావంతో పనిచేయాలని,విద్యార్థుల ప్రగతికి పాటుపడాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం పరిగి ఎంఈఓ హరిచంద్ర,పరిగి మండల శాఖ అధ్యక్షుడు కావలి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, పూడూర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి అంజిలయ్య,కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షుడు వెంకటయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి వెంకటయ్య, జి గోపాల్,రామాంజనేయులు, నర్సిములు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి బుగ్గయ్య,విరేశం, మధు సుధన్, వెంకటయ్య,జిల్లా నాయకులు బాల్ రాజు,భీమయ్య, శ్యామ్, వెంకయ్య, రాకేష్,ప్రకాష్, లక్ష్మీ నర్సిములు, సుధాకర్,రవీ, బుచ్చయ్య, నర్సిములు, ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గోపాల్ రెడ్డి ని పరామర్శించిన వెంకటాపురం గ్రామస్తులు ...



ప్రజా గొంతుక న్యూస్..

గుర్రంపోడు మండలంలోని పాశం వారి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు సమాచారం తెలుసుకున్న వెంకటాపురం గ్రామ సర్పంచ్ బచ్చనబోయిన శ్రీను యాదవ్ ఉప సర్పంచ్ వెల్దండ వెంకట్ రెడ్డి వీరితో పాటు గ్రామస్తులు హైదరాబాద్ వెళ్లి గోపాల్ రెడ్డి ని పరామర్శించారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

## వాలిబాల్ టోర్నీ విజేత కొత్త మారేడుబాక,,,



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

విజేతలకు ఎం యల్ ఎ బహుమతుల ప్రధానం,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం ఆర్ కొత్తగూడెం గ్రామంలో జరిగిన మెగా వాలీబాల్ టోర్నీ మూడు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు, చర్ల.దుమ్మగూడెం.వెంకటాపురం మండలాల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలో విజేతలుగా నిలిచిన మొదటి విజేత జట్టు కొత్త మారేడుబాక జట్టుకు డాక్టర్ తెల్లం.వెంకట్రావు గారి చేతుల మీదుగా ఇరవై వేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. రెండవ విజేతకు చర్ల మండలం, కొయ్యూరు జట్టుకు,గ్రామస్తులు ఇందుల రామారావు సత్యవతి గార్ల జ్ఞాపకార్థం రెండవ బహుమతిగా 12వేల రూపాయలు వారి కుమారులు రమేష్, బుచ్చిబాబు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. మూడో బహుమతిగా అంజి పాక జట్టుకు, ఆరువేల రూపాయలు,మామిడిగూడెం గ్రామస్తులు సూరిబాబుచే ఇవ్వడం జరిగింది. ఈ మెగా వాలీబాల్ టోర్నీలో సహకరించిన గ్రామస్తులు, గ్రామ ప్రజలు, యువజన నాయకులు గ్రామ పెద్దలు తుర్రం రవికుమార్, మహమ్మద్ ఇర్షాద్,కొల్లూరి ప్రవీణ్,మురారి, బిందు ప్రతాప్,వరుస. పవన్, మొగలి రాజేష్,లంక సాగర్, ఆకుల భాను కుమార్,బెల్లం అనిల్ కుమార్,ఇమ్రాన్ భాయ్ అదేవిధంగా సహకరించిన గ్రామ పెద్దలు జోగిరాజు, చిట్టిబాబు రాజు, సీతారామరాజు, రాజబాబు,కెల్లా రాము,చింతకాయల హరిబాబు,కారం నరేష్, సాగర్,యుగంధర్,ఇందుల రమేష్,ఇందల బుచ్చిబాబుకి టోర్నీ నిర్వాహకులు హృదయపూర్వక అభినందన ధన్యవాదాలు తెలియజేశారు.



# క్రీడలు శారీరక వికాసానికి దోహదపడుతాయి

యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిత్యం వహించాలి

దళిత సంఘం మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దళిత యువజన సంఘం సభ్యులు ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల దళిత సంఘం, పరిగి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక వికాసానికి దోహదపడుతాయని అన్నారు. ముఖ్యంగా క్రీడలు యువతను ఆరోగ్యంగా మరియు మానసికంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. యువకులు క్రీడల్లో రాణించి శారీరక మానసిక దృఢత్వాన్ని పెంచుకొని క్రీడల్లో మండల స్థాయి, జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు.భవిష్యత్తు తరాలు శారీరక ధారుడ్యం, మానసిక ఉల్లాసంతో ఎదిగేందుకు తోడ్పడేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని కొనియాడారు.క్రీడల వల్ల జీవన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సూచించారు.ప్రతి ఒక్క క్రీడాకారుడు స్నేహ భావంతో క్రీడలను ఆడాలని అన్నారు.క్రీడాకారులకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం మాజీ అధ్యక్షులు నాగని ఎల్లయ్య,ఘంటసాల పెంటయ్య,బాలు పోలీస్, భీంసేన్,దండు వెంకట్,క్రీడా నిర్వాహకులు కొనిగల్ల రవి కుమార్, మేకుల



యాదగిరి,కొడుదుటి భాను,నాగని మురళి,కొమ్ము మోహన్,నరేష్,చెన్నయ్య,మహేష్,సచిన్,సంఘం సభ్యులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

అంబేద్కర్ నాగరాజు.

-ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

అంబేద్కర్ స్వచ్ఛంద సేవ సంస్థలో పనిచేయాలనుకునే వాళ్ళు ఉంటే సంప్రదించగలరు.

చింతకాని మండల ప్రతి గ్రామ ప్రజలకి ఈనెల ఏప్రిల్ 14 అనగా వచ్చే ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా చింతకాని మండలంలో ఎన్నడూ జరగని విధంగా మరి అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ నాగరాజు ఆధ్వర్యంలో ఈ యొక్క అంబేద్కర్ జయంతి ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలో ఉన్న అంబేద్కర్ వారసులు అంబేద్కర్ యొక్క కమిటీ సభ్యులు అందరు కూడా ఈ యొక్క ప్రోగ్రాం కి ఎండ రాకముందే ఉదయం 10 గంటలకు హాజరు కావాలి. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి పెద్దవారి నుంచి చిన్న వారి వరకు కూడా కొబ్బరికాయ,పూలమాల చేసే సౌకర్యం కల్పించబడుతుంది. అదేవిధంగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం కలదు. డాక్టర్ కోట రాంబాబు ,డాక్టర్ కొరపాటి ప్రదీప్ బృందం మరియు విజయలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ నాగేశ్వరావు వీళ్ళు ముగ్గురు డాక్టర్లు అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొనటానికి వస్తున్నారు. అలాగే ప్రతి గ్రామంలో ఉన్న స్వచ్ఛందంగా బ్లడ్ ఇవ్వడానికి కూడా తలేసేమియా వ్యాధి పిల్లలకి బ్లడ్ ఇవ్వడానికి తప్పనిసరిగా ఆరోజు 10 గంటలకల్లా రావాలని కోరుకుంటున్నాను. ఉదయం 10 గంటలకు చింతకాని మండలంలో మన అంబేద్కర్ జయంతి అయిపోయిన తర్వాత ప్రతి గ్రామంలో సాయంత్రం ఐదు గంటలకు కూడా ప్రతి గ్రామంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు చేపట్టాలి. అలానే ప్రతి గ్రామం నుంచి మహిళలు కూడా అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. వీలైతే గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో ముగ్గులు పోటీలు కూడా నిర్వహించాలని అన్నారు. అందుకనే ముందుగా అందరు కూడా ప్రతి గ్రామ సర్పంచి వార్డ్ నెంబర్లు,ఎంపీటీసీలు,ఎంపీపీ ఇంకా మిగతా ప్రజాప్రతినిధులు ఎవరైనా కులమత బేధములు లేకుండా హాజరుకావాలని అన్నారు. కంపల్సరిగా ఏప్రిల్ 14 వచ్చే ఆదివారం ఉదయం పదిగంటలకి మరి చింతకాని మండలంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించబడుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అంబేద్కర్ నాగరాజు అన్నారు. మరి ముఖ్యంగా అంబేద్కర్ స్వచ్ఛంద సేవ సంస్థలో పనిచేసే వాళ్లు ఎవరైనా ఉంటే ఈ సంస్థలో నెంబర్ షిప్ పొందాలనుకునే వారికి ప్రత్యేకంగా అంబేద్కర్ స్వచ్ఛంద పాసులు ఇవ్వబడతాయి.కావున స్వచ్ఛందంగా ఎవరైనా పనిచేసే వాళ్లు ఉంటే ఏప్రిల్ 14 లోపు సంప్రదించవలసినదిగా మనవి ఫోన్ నెంబర్ 6301360449 అంబేద్కర్ నాగరాజ్.



## అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతివేడుకలు




ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి లోని ప్రధాన కూడలి ప్రాంగణంలో అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు పూలమాలవేసి నివాళులర్పించారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీలు చదువుకోడానికి కృషిచేసిన మహనీయుడని, అంటరాని వారికోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి అని మహాత్మజ్యోతిరావు పూలే గురించి అభిమాన సంఘ నాయకులు తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్దెల గురునాథం, సూరేపల్లి జ్ఞాన రత్నం, బొడ్డు బాబురావు, పసుమర్తి గురునాథం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, దుడ్డెల సంజయ్ ,కిన్నెర గిరి ప్రసాద్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల ఈదయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాదాసు వెంకన్న మాదిగ, సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, కందరబోయిన గోపి, వినయ్, కుక్కల బాలు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి తలంబ్రాలు తయారుచేసిన మహిళా భక్తమండలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో తలంబ్రాలు కలిపే కార్యక్రమం శ్రీరామనవమి శ్రీసీతారాముల కళ్యాణం సందర్భంగా మహిళ భక్తమండలిచే తలంబ్రాలు తయారు చెసే కార్యక్రమం దేవాలయంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా భక్త మండలి వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోవెన్ రెడ్డిసంధ్య, కామిశెట్టిశైలజ,ఉజ్జీనిమంజుల,పోలోజుశ్రీలత,బొబ్బిల్లసంధ్య,ఉప్పలకుసుమ,కామిశెట్టిశ్రీదేవి, బొబ్బిల్లమాధవి,చింతలకరుణ,నాంపల్లి సంగీత,బొబ్బిల్ల సుజాత,దాడిపద్మ, బ్రాహ్మణ సేవా సమితి కటకం సునిత గోరంటీసంధ్య, కొండ శైలజ, దాచేపల్లి రామదేవి, కామిశెట్టికావ్య,సముద్రాలవాణి,సోమారపు లక్ష్మమ్మ, కాసులకౌసల్య,ఉప్పలదీపిక, కాసానిఐలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



### పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహాత్మ జ్యోతి రావు పూలే సేవలు మరువలేనివని కొనియాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం కృషి చేసిన సామాజిక దార్మనికుడు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే అని, వారి జయంతి వేడుకలను సమాజంలో అనగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవాతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు

కుల, లింగ వివక్షతకు చావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని, విద్యత ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు ,అంటూ రానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగుతాయని భావించి మొదట తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు సమాజ పుననిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ యువజన సంఘం టి ఎస్ ఎస్ ఏ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిభా పూలే 198వ జయంతి.



ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

మహాత్మ జ్యోతిబా పూలేజయంతి వేడుకలలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం మహాత్మ పూలే కు భారతరత్న ప్రకటించాలి అంబేద్కర్ యువజన సంఘం.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించచన పూలే జయంతి కార్యక్రమనికి ముఖ్య అతిది గా విచ్చేసిన సత్యం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి శు భాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతు మహాత్మ పూలే కి భారతరత్న ఇవ్వాలని సంఘం నుండి డిమాండ్ చేసినారు, సామజిక విప్లవకారుడు బడుగుల అసజ్యోతి మహిళా లకు విద్య నాదించిన మహానుభావుడు పూలే అని వారు కొనియాడారు అనంతరం మహిళకు పిల్లలకు పండ్లు పులిహొర పంపిణీ చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో కల్పన జాన్సీ ఖాన్ శ్రీను అన్నపూర్ణ జ్యోతి తులసి రమేష్ కొండలు లక్ష్మి విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బొంపల్లిలో భక్తిశ్రద్ధలతో బొడ్రాయి, హనుమాన్ దేవాలయ వార్షికోత్సం



**- బోనాలతో నైవేద్యాలు సమర్పించిన భక్తులు**

ప్రజా గొంతుక దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో బొడ్రాయి, హనుమాన్ దేవాలయ మూడోవ వార్షికోత్సవ వేడుకలను గురువారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా హనుమాన్ దేవాలయంలో పూజలు చేసిన భక్తులు.. తదనంతరం బొడ్రాయికి పూజలు చేశారు. అనంతరం డప్పుచప్పుళ్లతో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి నైవేద్యాలతో సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వరాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ శాయంపేట:

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలో జ్యోతిరావు పూలే 198వ జయంతిని పాఠశాల ప్రధానాచార్యులు మోతే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి ప్రధానాచార్యులు మోతె రాజ్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహనీయుల సేవలను మరువకూడదని వారు చూపిన మార్గంలో సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బీర్ల



ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు నాశమైన వెంకటేష్ తండ్రి నాశమైన సాయిలు ఇటీవల మరణించడంతో అలాగే కాంగ్రెస్ నాయకులు పాశం వెంకటేష్ యాక్సిడెంట్ కు గురి కావడంతో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బాధితులను పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని కల్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగర్తి మల్లేశం, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరాములు నాయక్, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కనకరాజు ముదిరాజ్, నాయకులు పల్లె బాల్ నర్సయ్య గౌడ్, తునికి మహేష్, దండు మల్లేష్, పంతులూరి కనకరాజు, సాయి కిరణ్, కృష్ణ, ప్రశాంత్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ముస్లిం సహోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు ప్రార్థనలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, రంజాన్ మాసంలోనే కురాన్ ఆవిర్భవించిందని నమ్ముతామని అందుకే ఈ పండుగతో ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటామని అన్నారు. నెలవంక చూసినప్పుడు రంజాన్ ఉపవాసం చివరి రోజు సాయంత్రం చంద్ర రాత్రి జరుపుకుంటామని తెలిపారు . చంద్ర రాత్రిలో కుటుంబాలు స్నేహితులు అందరూ కలిసిమెలిసి విందులో పాల్గొంటామని, నెలవంక ని చూసిన మరుసటి రోజు రంజాన్ పండుగ చేసుకుంటామని అన్నారు. అదేవిధంగా బుధవారం తో రంజాన్ ఉపవాస దీక్షలు ముగిశాయని, అని అన్నారు. అదేవిధంగా ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రంజాన్ మాసం ముగిసిన తర్వాత షెహ్వాల్ మాసం ప్రారంభంరంజాన్ పండుగ ను ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రంజాన్ తొమ్మిదో నెల.ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ప్రధాన పండుగ ఈద్ ఉల్ ఫితర్. నెల రోజుల పాటు సాగిన ఉపవాస దీక్షలు ముగించి రంజాన్ పండుగ ఘనంగా జరుపుకుంటామని అన్నారు. రంజాన్ అనేది అరబిక్ పదం నుంచి వచ్చిందని ఇస్లాంలోనే ఐదు ముఖ్యమైన భాగాలు ఉన్నాయి అని అన్నారు. వాటిలో రంజాన్ ఒకటి. షహదా అంటే దేవుడిని నమ్మటం, సలాత్ అంటే ప్రార్థించడం, జకాత్ దానం ఇవ్వడం, సామ్ రంజాన్ సమయంలో ఉపవాసం పాటించడం, హజ్ మక్కాకు తీర్థయాత్రకు వెళ్ళడం అనేవి ఐదు ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకుంటామని, తెల్లవారుజాము నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటామని అన్నారు . శాంతి, సంతోషం, మార్గదర్శకత్వం ఇవ్వమని కోరుకుంటూ ప్రార్థిస్తామని అన్నారు. రంజాన్ మాసంలో దానాలు, దాతృత్వ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. రంజాన్ ముగింపులో ఖద్ర్ అని పిలిచే ఒక ప్రత్యేకమైన రాత్రి జరుపుకుంటామని, ఇది సంవత్సరంలో అత్యంత పవిత్రమైన బుధవారం రాత్రిగా పరిగణిస్తామని అన్నారు.ఆయురారోగ్యాలు, దీవెనలు కలగాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా భగవంతుడిని అల్లాని ప్రార్థిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. రంజాన్ పండుగ ను పురస్కరించుకొని ముస్లింల ప్రార్థన స్థలానికి స్థానిక ఎస్ఐ మధుబాబు హాజరై ప్రశాంత







వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఎలాంటి గొడవలు లేకుండా మత సామరస్యాన్ని ప్రతీక గా రంజాన్ పండుగని, నిలవాలని వారు ముస్లిం సోదరులు కోరారు.

### ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో.బీసీ ఎస్టీ బాయ్స్

## హాస్టల్లో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల పట్టణంలో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే పట్టణంలోని ఎస్సీ ఎస్టీ బీసీ బాయ్స్ హాస్టల్లో ఘనంగా నిర్వహించినారు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ.11 ఏప్రిల్ 1827–28 నవంబర్ 1890.మహారాష్ట్రకు చెందిన భారతీయ సామాజిక కార్యకర్త,వ్యాపారవేత్త,కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు రచయిత.అతని పని అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మహిళలు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో అనేక రంగాలకు విస్తరించింది.అతను అతని భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులు.పూలే తన మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిదేవాడలో ప్రారంభించాడు.19వ శతాబ్దంలోనే మహిళా సాధికారతను గుర్తించి భార్యను విద్యావంతురాలిని చేయడమే కాకుండా,సామాజిక సంస్కరణోద్యమంలో సావిత్రి బాయికి వెన్నుదన్నుగా నిలచిన నిజమైన స్త్రీవాది.బాల్య వివాహాలను వ్యతిరేకించి వితంతు పునర్వివాహాలను ప్రోత్సాహించారు. దళితులకు,శూద్రులకు,మహిళలకు పాఠశాలలు తెరిచారు.ఇందుకు అప్పటి చాంధసవాద సమాజం నుంచి ఎదురైన ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొన్నారు.మన దేశంలో లింగ వివక్ష పై,కుల వివక్ష పై,అంటరానితనం,సామాజిక అసమానతలపై పంతొమ్మిదో శతాబ్దంలో ఆయన జరిపిన పోరాటం తర్వాతి కాలంలో అంబేద్కర్ లాంటి వారికి స్ఫూర్తి నిచ్చింది. అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు బండి



సత్యనారాయణ,నస్పూర్ మండల ఉపాధ్యక్షుడు అరవింద రెడ్డి.విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల ట్రాక్టర్ బోల్తా..15 మందికి గాయాలు







**- పరామర్శిచిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం పరిధిలోని కాంసానిపల్లిలో ఘోర ప్రమాదం జరిగింది. ఉపాధి కూలీలతో వెళ్లి ఉపాధి పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్లో 18 మంది మహిళలు, పురుషులు ఉపాధి కూలీలు ఉండగా ముగ్గురు క్షేమంగా బయటపడగా 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రంజాన్ పర్వదిన పండుగ నాడు గురువారం 11 గంటలకు చోటు చేసుకుంది. అని స్థానికులు గ్రామస్తులు వివరాల ప్రకారం ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామ పరిధిలో ఉపాధి హామీ కూలీల పనులకు అదే గ్రామానికి చెందిన గడ్డం పద్మ వ్యవసాయ పొలంలో లేవలిగ్ పనులు చేసి ముగించుకొని తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ యజమాని కొట్టే ఆంజనేయులు ట్రాక్టర్ నడుపుతుండగా ఒక్కసారిగా బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. గమనించిన స్థానికులు వెంటనే 108 కు సమాచారం అందించారు. అనంతరం గాయాల పాలైన ఉపాధి కూలీలను అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని గాయాల పాలైన ఉపాధి కూలీలను పరామర్శిచారు. డాక్టర్ వృత్తిగా స్వయంగా ఉపాధి కూలీలకు వైద్యం చేశారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఉప్పునుంతల మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మోపతయ్య, మండలా ఆధికారి ఎంపీఓ, నారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజేష్ బాధితులను పరామర్శిచారు. విషయం తెలుసుకున్న ఉపాధి కూలీలా కుటుంబ సభ్యులు ఉటావుటిన పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాధితులను పరామర్శించారు. గాయాల పాలైన ఉపాధి కూలీలా స్కానింగ్ ఎక్స్ రేకు ప్రైవేటు ల్యాబ్లను ఆశ్రయిస్తున్నారు. ఉపాధి కూలీలు మెరుగైన పూర్తి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. గాయపడిన వారూ.. పాతుకుల వెంకటమ్మ, మాచర్ల జంగమ్మ, కాంపల్లి నిరంజనమ్మ, మాచర్ల పార్వతమ్మ, మాచర్ల జంగయ్య, కలమండల లక్ష్మి, చింతల లక్ష్మమ్మ, కాంపల్లి శంకరయ్య, ఎల్లపాకుల జ్యోతి, కలమండల కిష్టయ్య, కుందేటి చిట్టెమ్మ, కుందేటి చిట్టెమ్మ, కలమండలి మణెమ్మ, కొట్టే అలివేల, కలమండలి కృష్ణవేణి ఉపాధి పనులు ముగించుకొని వస్తుండగా గాయపడిన కూలీలు, రంజాన్ పర్వదినా సందర్భంగా ఉపాధి కూలీలతో పని చేపించడం ఏంటి అని ప్రజా సంఘాలు, కుటుంబ సభ్యులు సంబంధిత శాఖ అధికారులను తీవ్రంగా ఖండిస్తున్నారు. రైతు గడ్డం పద్మ వ్యవసాయ పొలంలో లెవలింగ్ పనులు ముగించుకొని వస్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి గాయాలు అయినట్లు తెలిసింది. నేను అందుబాటులో లేను నేను ఇంతక ముందు కూడా ట్రాక్టర్ల వెళ్ళవద్దు అని సూచించా ఉపాధి కూలీలు దగ్గర సమీపంలో పనులు కల్పిస్తాం దూరం వెళ్లవద్దు అని ముందే చెప్పాం ఆదివారం తప్ప మిగతా రోజులు ఉపాధి కూలీలు పనిచేసుకోవచ్చు. ఉపాధి పనులకు వచ్చేవారిని మేము వద్దు అననికే రాదు రంజాన్ పండుగ సందర్భంగా కొందరు మాత్రమే పండుగ నిర్వహించుకుంటారు. మిగతావారు ఊరకనే ఉంటారు కాబట్టి పనులకు వెళ్లి చేసుకోవచ్చు. మండల పరిధిలో మెడికల్ రి మెంబర్స్ అమౌంటు రెండువేల వరకే ఉంటుంది. ఉపాధి కూలీల వైద్యం ఖర్చు ఎక్కువైతే బిల్లులు ఉన్నత అధికారికి డిఆర్డిఓ దృష్టికి తీసుకెళ్తాం కంసానిపల్లిలో ఫీల్డ్ అసిస్టెంట్ గతంలో సస్పెండ్ అయ్యింది. వారు లేకపోవడం కూడా మాకు ఇబ్బందిగా ఉంది టెక్నికల్ అసిస్టెంట్ దగ్గర ఉండే పనులను చూసుకుంటారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు ఎల్. దేశ్యా నాయక్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు చింతల ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ సహాయ కార్యదర్శి చింతల నాగరాజు,శివ, శంకర్ నాయక్,మల్లేష్,రాములు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఉపాధి కూలీలను పరామర్శించి ఉపాధి కూలీలకు మెరుగైన వైద్యంతో పాటు, బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేను వారానికి మూడుసార్లు వెళుతుంటాను ఈ ప్రమాదం జరగడం మండలంలో ఇదే మొదటిసారి – ఏపీవో, సుదర్శన్ గౌడ్ మేము రోజు వెళ్లినట్లే ఉపాధి కూలీ పనులకు వెళ్తున్నాం ట్రాక్టర్లో ఉపాధి పనులకు వెళ్లి తిరిగి మళ్లీ ట్రాక్టర్లో వస్తుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడింది నాకు ఎడమ చెయ్యి బలమైన గాయం ఏర్పడింది. చెయ్యి స్కానింగ్ తీయాలంటే బయటికి వెళ్లి ప్రైవేట్ ఆస్పత్రిలో స్కానింగ్ తీపించుకున్నాం. అధికారులు ప్రభుత్వం మాకు పూర్తిస్థాయిలో వైద్యం అందించి కూలి నాలి చేసుకునే మాకు ఆర్థిక సాయం ప్రకటించి ఆదుకోవాలి. చేతి కుదురుకోకపోతే బతికేది ఎట్లా – మాచర్ల చంద్రయ్య, ఉపాధి కూలీ, కంసానిపల్లి గ్రామం.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ శుభాకాంక్షలు సీతక్క



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 11: ములుగు జిల్లా కేంద్రములో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లకు శుభ కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

ఈ సందర్భంగా మాట్లాడుతూరంజాన్ పండుగ మత సామర స్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అల్లా దీవెన లతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించా రు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. క్రమశిక్షణతో ఉండటం, ఐకమత్యంతో మెలగటం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని, మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

## జ్యోతి రావుపూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 11: ములుగు ఎంఎల్ఏ క్యాంప్ కార్యాల యంలో మహాత్మా జ్యోతి రావుపూలే జయంతి సంద ర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళు లర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.అనంతరం మాట్లాడుతూ

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజి కంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువు కుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీ బాయిని విద్యావంతు రాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్ని ర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీ యమన్నారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలేకు



నిజమైన నివాళులు అని మంత్రి వర్యులు డాక్టర్ సీతక్కపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

### శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాలలో

## 2024-25 విద్యా సంవత్స రానికి దరఖాస్తులు స్వీకరణ

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 11: 2024-25 విద్యా సంవత్సరంనకు గాను ప్రవేశాలకు ములుగు జిల్లా నుంచి దరఖాస్తులను స్వీకరిస్తునట్లు శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె లక్ష్మీనర్సమ్మ గురువారం తెలిపారు. ములుగు జిల్లాలోని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థుని విద్యార్థులు దరఖాస్తు చేసుకొ నుటకు అర్హులనీ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు వారు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల - మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్ ఎన్ఐటి, హన్మకొండ జిల్లా లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 38 సంవత్సరాల నుండి దాదాపు 200 మంది విద్యా ర్థినీ, విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యాబోధన, వసతి గృహం కల్పిస్తూన్నామని,మా పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం రిజల్ట్స్ తో ప్రతి సంవ త్సరం ఉత్తీర్ణత అవ్వటం జరుగుతుందన్నారు. ఈ దరఖాస్తులు ఏప్రిల్ 30 వరకు తీసుకోబడునని ఆమె తెలిపారు. దరఖాస్తుతో పాటు తప్పని సరిగా ఈ క్రింది తెల్పిన పత్రాలను జతపర్చుటకు తీసుకొని రాగలరనీ అన్నారు. వికలాంగుల సదరం (సదరం) సర్టిఫికెట్,పుట్టిన తేది సర్టిఫికెట్,స్టడీ (స్టడీ) సర్టిఫికెట్కులం ఆదాయం ధ్రువీకరణ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,రేషన్ కార్డు పత్రం,4 పాస్ ఫోటోలు మిగతా వివరాలకు మా ఫోన్ నెంబర్లు 6300585912, 9440739423,8801117608,9866673486,8008136309 సంప్రదించాలని ఆమె కోరారు.మిగతా వివరాలకు శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల, మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్:- ఎన్ఐటి, జిల్లా: హన్మకొండ, తెలంగాణ రాష్ట్రం - 506004 అడ్రస్ ను సంప్రదించాలని ఆమె తెలిపారు.



## కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కుంభం రాములు ఎనలేని కృషి.



రాములు మృతి పార్టీకి, కుటుంబానికి తీరనిలోటు.

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి డిండి

కమ్యూనిస్టు పార్టీ,ఆశయాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కుంభం రాములు కృషి మరువలేనిదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు.గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ )కందుకూరు గ్రామ శాఖ సినీయర్ నాయకుడు కుంభం రాములు మృతి పార్టీకి,కుటుంబానికి తీరనిలోటని అన్నారు.కుంభం రాములు పార్థివదేహంపై సీపీఐ జండాను కప్పి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ సీపీఐ కందుకూరు గ్రామ శాఖ నిర్మాణంలో రాములు కీలక పాత్ర పోషించి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న కమ్యూనిస్ట్ పార్టీ లక్ష్యాన్ని, ఆశయాలను ప్రజల్లోకి తుసుకెళ్లేందుకు ప్రజల చైతన్యం కోసం బందగీ దళంలో బుర్రకత కళాకారునిగా రాములు పనిచేసారు.సినీయర్ నాయకునిగా,నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా తుది శ్వాస వరకు కుంభం రాములు పార్టీలో కొనసాగారని అన్నారు.

నివాళులు అర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి,రైతు సంఘం దేవరకొండ మండల కార్యదర్శి పల్లా రంగారెడ్డి,శాఖ కార్యదర్శి శ్రీను,కుంభం బుచ్చయ్య,గుద్దేటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతోఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు.ఇందులో భాగంగా

గురువారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లింసోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలుతెలుపుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు,హమ్ సాథ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం.డి యాకూబ్ పాషా మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికిచిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు.ప్రతి ఏడాదిహిందూ,ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్

పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్నిచాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు.30

రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లాఅనుగ్రహం పొందుతారని తెలిపారు.ఆ అల్లా చల్లనిదీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగాపండి ప్రజలు

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలనిఆకాంక్షించారు.ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన,ఆధ్యాత్మికవాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి. నాగవరం గ్రామంలో నవయుగ అంబేద్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో మహాత్మ జ్యోతీబా పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.పూలే చిత్రపటానికి పులమలాలు వేసి జయంతి శుబాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా సంఘం ఆద్యక్షులు బొమ్మ అనీల్ కుమార్ మాట్లాడుతూ పూలేకు భారతరత్న ఇవ్వాలని సంఘం నుండి డిమాండ్ చేశారు.సామాజిక విప్లవ కారుడు బడుగుల ఆశాజ్యోతి మహిళలకు విద్యానందించాలన మహానుబావుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏసూరి నరసింహా, ఊదరిరమేశ్ సుంకరిహరినాద్,కుంటి శంకర్, బొమ్మమధు,చీమకండ్ల సాయి, బొమ్మవంశీ,బొమ్మ నాగులు బొమ్మ మల్లేశ్,కుంటి అజయ్,బొమ్మ కుమార్, బొమ్మ నవీన్,తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం




ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన కుకునూరుపల్లి లచ్చవ్వకుటుంబానిపరామర్శించి,50 కీలోల బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజు గౌడ్, అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులోవారికుటుంబానికిఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్,గ్రామ శాఖ అద్యక్షులు ముసిని శ్రీశైలం, కేంగర్ల రవి, మూసిని భానుచందర్ , పబ్బాల రాజు, గగిల్లపురం ఎల్లయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రొత్త హ్యాండ్ బాల్ అసోసియేషన్ కు ఒలింపిక్ సంఘానికికు సంబంధం లేదు



//ప్రజాగొంతుక న్యూస్ //ఉమ్మడి ఆదిలాబాద్ క్రైమ్ ప్రతినిధి//ఏప్రిల్ 12//

సోమవారం మంచిర్యాల లోని వివేకావర్ధిని డిగ్రీ కాలేజి లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇదే నెల ఏడవ తేదీన మూన్ లైన్ బ్లాంకెట్ హాల్ శ్రీరాంపూర్ లో హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగినవని ఈ క్రొత్తగా ఏర్పడిన హ్యాండ్ బాల్ అసోసియేషన్ కు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కు ఎలాంటి సంబంధం లేదని గత కొన్ని సంవత్సరంల నుంచి ఎంతో మంది క్రీడాకారులను తయారు చేసి రాష్ట్ర, దేశంలోనే ఎంతో మంది క్రీడా కారులను తయారు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ గోనె శ్యామ్ సూందర్, జనరల్ సెక్రటరీ కనపర్తి రమేష్, కోశాధికారి అలుగువెల్లి రమేష్ రెడ్డి ఉన్న హ్యాండ్ బాల్ అసోసియేషన్ కు మాత్రమే ఒలింపిక్ అసోసియేషన్ లోమరియు స్పోర్ట్స్ అథారిటీ అనుబంధం ఉంది. క్రొత్తగా ఎన్నికలు నిర్వహించి సెక్రటరీ అయినా పెంచర్ల శ్రీధరకు సంబంధించిన హ్యాండ్ బాల్ అసోసియేషన్ కు ఒలింపిక్ సంఘానికి గాని జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి గాని ఏలాంటి సంబంధం లేదు. క్రీడ స్పోర్ట్స్ అథారిటీ మరియు ఒలింపిక్ సంఘంలతో గుర్తుంపు లేని అనాదికారిక క్రీడా సంఘాల కార్యక్రమంలలో ఒలింపిక్ కమిటీ సభ్యులు పాల్గొనరాదని, భవిష్యత్తు లో ఇలాంటి క్రీడ సంఘాలు పెట్టి క్రీడా కారులను అయోమయం చేసే క్రీడ సంఘాలపై చర్యలు తీసుకుంటామని ఒలింపిక్ కమిటీ సభ్యులు తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఒలింపిక్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఈ రామ్ చందర్, ఎం శ్రీనివాస్, కార్యదర్శి ప్రాన్సిస్ జోసెఫ్, కోశాధికారి కనపర్తి రమేష్, జాయింట్ సెక్రటరీ పుల్లూరి సుధాకర్, కమిటీ సభ్యులు లింగంపల్లి శరత్ బాబు, రాజేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిభా పూలే 198వ జయంతి.



ప్రజా గొంతుకన్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

మహాత్మ జ్యోతిబా పూలేజయంతి వేడుకలలో మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ బోనకల్ మండల అధ్యక్షుడు మందా అశోక్ మహాత్మ పూలే కు భారతరత్న ప్రకటించాలి.యం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమనికి ముఖ్య అతిది గా విచ్చేన మంద అశోక్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతు మహాత్మ పూలే కి భారతరత్న ఇవ్వాలని యం ఆర్ పి ఎస్ నుండి డిమాండ్ చేసినారు, సామజిక విప్లవకారుడు బడుగుల అసజ్యోతి మహిళా లకు విద్య నాదించిన మహానుభావుడు పూలే అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో అంతోటి దిలీప్ మంద నవీను ఇరుగు పుల్లారావు ( ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్) మంద దయ వేణు వినోదు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




-సామాజిక సేవలో నల్లనాగుల వెంకట చారి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

గత కొన్ని సంవత్సరాలుగా పలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నసామాజికవేత్త నల్లనాగుల వెంకట చారి ఈరోజు మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కట్కూరు గ్రామానికి చెందిన గుజ్జుల కనకయ్య ఆకస్మిక మరణం చెందడం జరిగింది. వారి కుటుంబానికి సామాజికవేత్త నల్లనాగుల వెంకట చారి సహకారంతో కట్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడగకుండానే సహాయం అందించిన నల్లనాగుల వెంకట చారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు, కార్యకర్తలు బొజ్జ వెంకటేష్ ,గొడుగు కమలాకర్, బోయ సతీష్, బోయ వెంకటేష్, బోయ ప్రవీణ్ ,బోయ బాల నరసయ్య మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మహాత్మాజ్యోతీ రావ్ పూలే కు ఘన నివాళులు

**పీడిత వర్గాలకు, మహిళలకు చదువును అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే...**

**పైస రాజశేఖర్ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు...**

**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ వద్ద ఎంఎస్పి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అస్తిత్వ ఉద్యమాల పితమహుడు మహత్మాజ్యోతి రావ్ పూలే 197 వ జయంతి ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూభారత సమాజంలో కులాల బానిసత్వం పోవాలని వివక్షతకు వ్యతిరేఖంగా మొట్టమొదట ఉద్యమించి న వెలుగురేఖ మహాత్మా జ్యోతి రావ్ పూలే అని, మొదటగా తన జీవిత భాగస్వామి సావిత్రీబాయి పూలే కు అక్షరాలు నేర్పించి స్త్రీలకు, నిమ్న వర్గాలకు పాఠశాలలు స్థాపించి చదువును ప్రసాదించిన మహెూన్నతుడు అని పీడిత వర్గాల అస్తిత్వ ఉద్యమాల కు ఆద్యుడి గా నిలిచాడని... అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయుడు, సాంఘీక విప్లవ మూర్తి అని మహాత్మ జ్యోతిరావు పూలే ఒక సామాజిక విప్లవ యుద్ధం... అనేక సంఘర్షణలతో కూడిన నేటి సమాజానికి ఆలోచనపరమైన ఆశయ రూపం.. అన్యాయాలను, ఆధిపత్యాన్ని ఎదిరించిన అక్షర యుద్ధం... అజ్ఞానంతో నిండిన అట్టడుగు వర్గాలకు చైతన్య రూపం... మానవాళి చేతనే మహాత్మ అని పిలిపించుకున్న మట్టి మనుషుల మహెూన్నత పోరాట శిఖరమని పూలే మహాశయా నీవు లేకపోతే చీకట్లో మగ్గెటోల్లమని , అక్షరం తెల్వక అజ్ఞానంలో ఉండి ఆగమై పోయేటోల్లమని, అందుకే మీ శ్రమ, త్యాగం, పోరాటం, బడుగు వర్గాల పట్ల ఉన్న నిబద్ధత అనిర్వచనీయం. ఆ



మహనీయుడు వేసిన భాటల్లోనే వారి స్ఫూర్తితోనే యస్సి, యస్ టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలు ఏకమై ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ, ఎంపీటీసీలు నల్లగొని పుష్ప బాలకిషన్ గౌడ్, అల్వాల రాధ ఎల్లయ్య, గౌడ సంఘం నాయకులు వనమైన వెంకటేష్ గౌడ్, సిపిఎం జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్ , నాయకులు గంధమల కిష్టయ్య, రాజశేఖర్, పద్మశాలి నాయకులు మంగళంపల్లి భాస్కర్, రజక సంఘం నాయకులు దేవరకొండ మల్లేష్, వడ్ల సంఘం నాయకులు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీపతి ప్రశాంత్, ప్రేమ్ కుమార్, కర్రే నరసయ్య, బాండ్లపల్లి అంజయ్య, బండపల్లి సిద్దులు, తదితరులు పాల్గొన్నారు...

# ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి.**

**పజా గొంతుక/బచ్చన్నపేట మండలం.**

జనగామజిల్లాలో ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు,బచ్చన్నపేట సిపిఎం కార్యాలయంలో కార్యదర్శులు మండల కమిటీ సభ్యుల సమావేశం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిపారు,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ,జిల్లాలో యాసంగి పంటలు ఇప్పటికే 40 శాతం భూగర్భ జలాలు అడుగంటి పోయి పంటపొలాలు ఎండిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ఒక ఎకరానికి 25 వెయ్యిలనుండి 30 వెయ్యిల వరకు పెట్టుబడి పెట్టి పెట్టిన పెట్టుబడిరాక రైతులు అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నారని ఎండిన పంటలకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం, మరియు ప్రభుత్వ హామీ మేరకు, 500 రూపాయల బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బచ్చన్నపేట ప్రాంతం దక్కన్ పీఠభూమిలో అతి ఎత్తైన ప్రాంతంగా ఉండి భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల పంట పొలాలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోయాయని ఎండిన పంటలను వ్యవసాయ అధికారులు ఎనమరేషన్ చేయాలన్నారు. ఎండాకాలం సమీపించడంతో నీటి కొరత చాలా తీవ్రంగా ఉందని నీటి కొరత లేకుండా ప్రభుత్వం చూడాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తే తేమ



పేరుతో ధాన్యం వ్యాపారులు మద్దతు ధర ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం తగిన మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్, బైరగోని బలరాం, తడేం రాములు ,పర్వతం నర్సింహులు, బాలరాజు, అమ్మరాజు,నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా వర్ధన్,రాజరాజేశ్వరి ఆశ్రమంలో బిర్యానీ అందజేత



**గొంతుక ప్రతినిధి/జనగామ:**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా లోని దాదాజీ క్లినిక్ డాక్టర్ వలి కుమారులు సయ్యద్ అబ్దుల్ అజీజ్,సయ్యద్ రెహాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వర్ధన్ అనాథాశ్రమం పిల్లలకు బిర్యాని ఆహారంగా ఇవ్వడం జరిగింది. అలాగే రాజరాజేశ్వరి అనాథాశ్రమంలో కూడా బిర్యాని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ప్రజలకు ఆహారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ వ్యవస్థాపక అధ్యక్షుడు జోగు భాస్కర్,నోముల మహేష్, సంగస్టాలిన్,జోగు ఉదయ్,సాయి, నరేంద్ర పవన్,దిలీప్,మను,నలిన్, ప్రశాంత్,అభినంద్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా.....

**ఎ రైతులను కలిసి ధైర్యాన్ని ఇచ్చిన జనగామ ఎమ్మెల్యే పల్లా...**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డు లో బుధవారం వడ్ల కొనుగోలు సమయంలో ట్రేడర్స్ రైతుల నుండి క్వింటాల్ కు 1500-1600 రూపాయల ధరతో చిట్టీలు ఇవ్వడంతో రైతులు ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డును రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడారు.రైతులు ఎవ్వరూ అధైర్య పడొద్దు అండగా నేనున్న అని ధైర్యం ఇచ్చారు. అనంతరం సంభందిత అధికారులతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ము కో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే అమ్ము కోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారెంటీ హామీ రైతుల వరి ధాన్యంకు క్వింటాల్ కు 500 బోనస్ ఈ సీజన్ లోనే చెల్లించాలన్నారు.కాగా అధికారులు జనగామ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు.

ముగ్గురు వ్యాపారులపై కేసు నమోదు.......

జనగామ వ్యవసాయ మార్కెట్లో రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు



ధాన్యం కొంటున్న ముగ్గురు వ్యాపారులపై జనగామ పోలీస్ స్టేషన్లో గురువారం కేసు నమోదైంది. బుధవారం వ్యవసాయ మార్కెట్లో జరిగిన రైతుల ఆందోళన నేపథ్యంలో అక్కడి పరిస్థితులపై ఆరా తీసిన రెవిన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు జనగామ పోలీసులు తెలిపారు